సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం | 14 | డిసెంబర్ | 2024 | పేజీలు : 17






## ఇంటి పెరట్లో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

6లో





# పేకాట

- గ్రామాల్లో విస్తరిస్తున్న పేకాటరాయిళ్లు
- సులభంగా డబ్బు సంపాదన
- కుటుంబం చిన్న భిన్నాం
- జిల్లా కేంద్రంతో పాటు మండల గ్రామాలకు విస్తరణ
- సమాచారం ఇస్తే తప్ప
- నిఘా పెట్టని పోలీసులు
- ఆడేవారు తప్ప మిగతా వారికి ప్రవేశం లేదు
- కట్టడి చేయాలన్న మండల గ్రామ ప్రజలు

తరిగొప్పుల డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య): తరిగొప్పుల మండలంలోని శివారు ప్రాంతాలలో పేకాట జోరు సాగుతుంది. కూర్చున్న చోటనే సులభంగా డబ్బులు సంపాదించాలని అత్యాశతో కొంతమంది తమ జేబులకు గుళ్ళు చేసుకుంటున్నారు. గతంలో జిల్లాలలోనే సాగిన జూదం నేడు మాత్రం మండల కేంద్రాలతో పాటు చిన్న చిన్న గ్రామాలలో సైతం పాకింది. ఎక్కడ చూసినా విచ్చలవిడిగా పేకాట ఆడుతున్నారు. ఏలాంటి శారీరక శ్రమ లేకుండా కూర్చున్న చోటునే సులభంగా ఎక్కువ మొత్తంలో డబ్బులు సంపాదించాలని ఆశ తో కొంతమంది తమ జేబులకు గుల్ల మిగతా 5లో..



## గుప్తనిధుల కోసం తవ్వకాలు



5లో



2లో

## నేడు మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి

హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్




# అత్యంత పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియ చేపట్టాలి

**మంత్రి కొండా సురేఖ**

**ఈ నెల 16 నుండి 31 తారీకు వరకు ఇందిరమ్మ సర్వే పూర్తి చేసేలా చర్యలు**

**జిల్లాల్లో 2లక్షల 33వేల 332 మంది మహిళలు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు**

**నియోజకవర్గానికి 3500ఇండ్ల చొప్పున మంజూరు,ఇంటి నిర్మాణానికి 5లక్షలు**

వరంగల్ ప్రతినిధి డిసెంబర్13 మేజర్ న్యూస్(సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను అత్యంత పారదర్శకంగా చేపట్టి ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ఇందిరమ్మ నోడల్ అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులకు నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో నగర మేయర్ గుండు సుధారాణి, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, రేవూరి ప్రకాశ్ రెడ్డి,జూమ్ మీ టింగ్ ద్వారా ఎం ఎల్ ఏ కేఆర్ నాగరాజు లతో కలిసి మంత్రి కొండా సురే ఖ వర్చువల్ గా హైద్రాబాద్ నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు.పేదవాడికి ఆకలి తీర్చడం ఎంత ముఖ్యమో తలదాచుకోవడానికి నీడ అంతకన్నా ముఖ్యమని భావించి రాష్ట్ర ప్రభుత్వం ఇంద్ర మహిళకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా,పారదర్శంగా ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక ఆప్ ను రూపొందించి డిసెంబర్ 5వ తేదీన శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. లబ్ధిదారుల ఇల్లు నిర్మిం చుకునేలా అవకాశం కల్పించి నాలుగు దశలుగా వారికి ప్రభుత్వం చెల్లింపులు చేస్తుందన్నారు.ఈ పథకం కింద నిర్మించే ఇల్లు కనీసం 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో వంటగది టాయిలెట్ సౌకర్యాలను కలిగి ఉండేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని, వచ్చే నాలుగు సంవ త్సరాలు దశలవారీగా 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభు త్వం ప్రణాళిక రూపొందించి,అందులో భాగంగా ఈ ఏడాది నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్ళను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది అన్నారు.ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న మహిళల వివరాలను సర్వేయర్లు నిష్పక్షపాతంగా అర్హుల వివరాలను ఇందిరమ్మ అప్ లో నమోదు చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి శాయంపేట కు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యుడైన శివ అనే వ్యక్తితో వర్చువల్ గా ఇందిరమ్మ ఇళ్ల వివరాల సేకరణ తీరును అడిగి తెలుసుకున్నారు.కమిటీ నిస్వార్ధంగా పనిచేసే అర్హులైన వారిని ఎంపిక చేయాలన్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి ఈ సందర్భంగా హెచ్చరించారు.



**పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

జిల్లాలో గత జనవరి మాసంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 2 లక్షల 33 వేల 332 మంది మహిళలు ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నారని, ప్రభుత్వ నిబంధన ప్రకారం జిల్లాలో గ్రామపం చాయతీ, మున్సిపల్,స్థాయిలలో మొత్తం 393 ఇందిరమ్మ కమిటీలను, కమిటీలో ఏడుగురు సభ్యులతో నియమించడం జరిగిందన్నారు. జిల్లాలోని 11 మండలాల్లో 325, వర్ధన్నపేట మున్సిపాలిటీలో 12, నర్సంపేట్ మున్సిపల్ పరిధిలో24, జి డబ్ల్యు ఎం సి వరంగల్ జిల్లా పరిధిలోని డివిజన్లో 32 కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు.దారిద్య రేఖకు దిగువన ఉన్న,ఫుడ్ సెక్యూరిటీ కార్డు గల, సొంత ఇంటి స్థలం ఉన్నవారికి, ఇల్లు లేని వారికి,గుడిసె,ఎ సి టైల్ రూఫ్ కచ్చా ఇల్లు గల వారికి, అద్దె వారికి,ఒంటరి మహిళ,భర్త చనిపోయిన మహిళలకు ప్రాధాన్యత క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈనెల 16 నుండి 31 లోగా సర్వే పూర్తి చేసేలా చర్యలు పటిష్ట చేపట్టడం జరిగిందని,ప్రతి సర్వేయర్ రోజుకు 25 చొప్పున 15 రోజుల్లో 500 గృహాలను సర్వే చేసేలా మొత్తం 619 సర్వేయర్లను నియమించడం జరిగిందన్నారు. సర్వే చేసే గ్రామంలో కనీసం మూడుసార్లు టామ్ టామ్ చేయిస్తున్నామని,యాప్ లో ఖచ్చితత్వంతో కూడిన వివారాలు నమోదు జరిగేలా ఎంపీడీవో, ఎంపీవో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షిస్తారన్నారు.

**నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 16వ తేదీ నుండి 31 వరకు నిర్వహించే ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను




పూర్తి పారదర్శకంగా చేపట్టాలన్నారు. వరంగల్ మహా నగరక పాలక సంస్థలోని 66 డివిజన్లలో వార్డ్ ఆఫీసర్లకు యాప్ లో వివరాల నమోదుపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కచ్చితంగా సమాచారం సేకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**నర్సంపేట శాసనసభ్యులు దొంతు మాధవరెడ్డి మాట్లాడుతూ**

నీడలేని వారికి నీడ కల్పించడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని చేపట్టిందని, ఒకవైపు లబ్ధిదారుల ఎంపిక మరోవైపు ఇళ్ళ నిర్మాణం ఏకకాలంలో కొనసాగించేలా అవసరమైన కార్యచరణ రూపొందించడం జరి గిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిష్పక్షపాతంగా ఇందిరమ్మ కమిటీల ద్వారా న్యాయం చేసేలా సంపూర్ణంగా సహకరిస్తామన్నారు.

**పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన వారందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైన ఇబ్బందులలో ఉన్నప్పటికి ఇచ్చిన వాగ్దానా లను నెరవేర్చుటకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. త్వరలోనే పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. ఇచ్చినా ఆరు గ్యారంటీలను నేరవేర్చడమే ప్రజా ప్రభుత్వం ప్రాథమిక ధ్యేయమని అన్నారు.

**వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ**

గూడు లేని వారికి నీడ కల్పించాలని ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.తన నియోజకవర్గంలో అర్హులైన అత్యంత పేదవారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా అధికారులకు ప్రజా ప్రతినిధుల ద్వారా పూర్తిగా సహకారం అందిస్తామన్నారు .ఈ సమావేశంలో నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిత,జి డబ్ల్యు ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు ఎంపీవోలు ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేకాట

మొదటి పేజీ తరువాయి..

చేసుకుంటూ తమ విలువైన జీవితాలతో పాటు కుటుంబాన్ని పోషించాల్సిన బాధ్యత మరచి జూదం మోజులో కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారు గతంలో జిల్లాలో సాగిన జూదం ఆట నేడు మండల కేంద్రంతో పాటు గ్రామాలలో విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ సాగుతోంది ఎవరైనా సమాచారం ఇస్తే తప్ప నిగా పెట్టి పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసిన సంఘటనలు చాలా అరుదుగా ఉన్నాయని చెప్పుకోవచ్చు మండల కేంద్రంలో కొంతమంది చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారు సైతం పేకాటలో డబ్బులు పెట్టి ఆడుతున్నారు కొన్ని కాలనీలో జనావాసాలకు దూరంగా ఉండే కొన్ని ప్రాంతాలను తమకు అనుకూలంగా మలుచుకొని గ్రామ శివారుల్లో చెట్ల పొదలు దట్టంగా ఉన్న ప్రాంతాలను అడ్డాగా మార్చుకొని ప్రతినిత్యం జూదాన్ని ఆడుతున్నారుఉదయం పూట వెళ్లి సాయంత్రం వరకు అక్కడే ఉండి జూదమాడి వస్తున్నారు ఎవరికి అనుమానం రాకుండా పంట పొలాలకు ఆనుకుని ఉన్న చెట్ల పొదలు గుట్టలు వేదికలుగా మార్చుకుంటూ అక్కడికి ఆడే వారిని మినహాయింపి ఇతరులకు ఎవరికీ ప్రవేశం, కానీ సమాచారం ఉండకుండా ఒక బృందంగా ఏర్పడి తాము అనుకున్న ప్రాంతానికి వెళ్లి జూదం ఆడుతున్నట్టు సమాచారం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇలాంటి వాటిని కట్టడీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు.

# నేడు మంత్రుల పర్యటన విజయవంతం చేయాలి



**హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్**

రేగొండ,డిసెంబర్13,మేజర్ న్యూస్ (సూర్య): నేడు నియోజకవర్గంలో మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణ రావు కోరారు. ఈరోజు భూపాలపల్లి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన నేపథ్యంలో రేగొండ మండలం బాగిర్తిపేట వద్ద శుక్రవారం హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. మంత్రులు శ్రీధర్ బాబు,దామోదర రాజనరసింహ పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఉదయం 11 గంటలకు రేగొండ మండలం బాగిర్తిపేటకు హెలికాప్టర్ ద్వారా చేరుకొని బాగిర్ధిపేట నుండి కొడవటంచ వరకు 50 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 130 కోట్లతో మెడికల్ కళాశాల హాస్టల్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన,10 కోట్ల తో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నాలుగవ అంతస్తు నిర్మాణానికి శంకుస్థాపన, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, అంబేద్కర్ సెంటర్ నుండి టూ ఇంకిన్లైన్ వరకు డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు అని పేర్కొన్నారు.

మంత్రుల పర్యటన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రుల పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు.



## కోటగుళ్ళకు సత్యనారాయణ స్వామి పీఠం బహుకరణ

గణపురం రూరల్, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ కు గణపురం మండల కేంద్రానికి చెందిన కత్తెర సుగుణ, సాంబయ్య దంపతులు సత్యనారాయణ స్వామి పీఠం ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి సత్యనారాయణ స్వామి పీఠం అందజేసిన సుగుణ, సాంబయ్య దంపతులకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## గుట్టపై షెడ్డు నిర్మాణానికి రూ.లక్ష విరాళం



గీసుగొండ డిసెంబర్13 మేజర్ న్యూస్ (సూర్య) గీసుగొండ మండలంలోని పురాతనమైన శ్రీలక్ష్మీనరసింహస్వామి గుట్టపై శాశ్వత రేకుల పందిరి నిర్మాణానికి దేవాలయ చైర్మన్ ఏనుగుల మంజుల సాంబరెడ్డి దంపతులు ఒక లక్ష బృహత్తర విరాళం అందజేసి భక్తి భావం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో గీసుగొండ శ్రీబసవేశ్వర దేవాలయ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, కమిటీసభ్యులు రామా కుమారస్వామి పాల్గొన్నారు. శ్రీబస వేశ్వర దేవాలయ చైర్మన్ చాడ సంజీవరెడ్డి, కమిటీసభ్యులు రామా కుమారస్వామి పాల్గొన్నారు .

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి



### నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలి

### విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్ 13 మేజర్ న్యూస్: నేడు శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గణపురం మండలాలతో పాటు భూపాలపల్లి పట్టణంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటించ నున్నారని,ఈ పర్యటనను విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹విజ్ఞప్తి చేశారు. శుక్రవారం భూపాలపల్లిలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, వంద పడకల ఆసుపత్రిలో రివ్యూ మీటింగ్ అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్) కు మంత్రులు రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మంత్రులిద్దరి షెడ్యూల్ ను మీడియాకు వివరించారు.ఉదయం 11 గంటలకు మంత్రులిద్దరూ హైదరాబాద్ లోని బేగంపేట ఎయిర్ పోర్టు నుండి ప్రత్యేక చాపర్ లో బయలుదేరుతారు. ఉదయం 11:40 గంటలకు రేగొండ మండలం రామన్నగూడెం గ్రామ శివారులో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద దిగి, అక్కడి నుండి మధ్యాహ్నం 12 గంటలకు భాగిర్థిపేట ఆర్చి వద్ద రూ.50 కోట్లతో ఏర్పాటు చేసిన బుద్దారం - కొడవటంచ గ్రామం వరకు బీటీ డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని. మధ్యాహ్నం 12:15 గంటలకు భూపాలపల్లిలో రూ.15 కోట్లతో 50 పడకల ఆయూష్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 12:30 గంటలకు రూ.130 కోట్లతో మెడికల్ కాలేజీ బిల్డింగ్ కాంప్లెక్స్ పనులకు శంకుస్థాపన మధ్యాహ్నం 12:45 గంటలకు రూ.13 కోట్లతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 3వ అంతస్తులో గదుల నిర్మాణం పనులకు శంకుస్థాపన అనంతరం మొగుళ్ళపల్లి మండలానికి 108 అంబులెన్స్ ను ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం అక్కడే డాక్టర్లతో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తారని మధ్యాహ్నం 1:30 గంటలకు రూ.4 కోట్లతో భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ నుండి కేటీకే 2 ఇంక్లైన్ వరకు బీటీ రోడ్డు , సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారని. మధ్యాహ్నం 1:45 గంటలకు భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ(పబ్లిక్ మీటింగ్)లో పాల్గొంటారని అనంతరం అక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ కు వెళ్లనున్నారని కార్యక్రమాలన్నింటిలో కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు, మీడియా మిత్రులు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయి జూడో పోటీలలో జంపయ్యకు కాంస్య పథకం

**క్రీడాకారుని ,కోచ్ ని అభినందించిన భారత జూడో సమాఖ్య కోశాధికారి కైలాష్ యాదవ్**

**తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను ప్రపంచానికి చాటాలనేదే లక్ష్యం**

**కోచ్ కు,జూడో క్రీడాకారులకు,ప్రిన్సిపాల్ లకు జీవితాంతం రుణపడి ఉంటా**

**కోచ్ ఇచ్చిన స్ఫూర్తి,ఆత్మస్థైర్యం తోనే ఈ విజయం... అండర్ 19 క్రీడాకారుడు - జంపయ్య**




గీసుగొండ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) 13వ తేదీన రోజు పంజాబ్ రాష్ట్రంలోని లూధియానా ప్రాంతంలో జరుగుతున్న 68వ పాఠశాల (యస్.జీ. ఎఫ్.ఐ) జాతీయ స్థాయి అండర్ 19సం.. బాలబాలిక జూడో ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరకాలలో 10వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన క్రీడాకారుడు డి.జంపయ్య జాతీయ స్థాయి జూడో పోటీలలో-50కిలోల విభాగంలో వరుసగా నాలుగు మ్యాచ్ గెలుపొంది, పంజాబ్ క్రీడాకారుడితో ఐదోవ మ్యాచ్లో ఓటమిపాలై, కాంస్య పతాకం కోసం జరిగే పోరులో జమ్ము-కాశ్మీర్ క్రీడాకారుడితో తలపడిన జంపయ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్ లో గెలుపొంది. తెలంగాణ రాష్ట్రానికి జంపయ్య 50కిలోల విభాగంలో కాంస్య పతకం (బ్రోన్జ్ మెడల్) సాధించారు.ఈ సందర్భంగా క్రీడాకారుడు జంపయ్య మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఉన్న తనను,నిరుపేద కుటుంబానికి చెందిన నన్ను ఈ రోజు దేశానికి పరిచేయం చేసి,జూడో క్రీడలో నాకు గుర్తింపు తీసుకొచ్చారని తన కోచ్ రాము హత్తుకొని భావోద్వేగానికి గురయ్యారు.కడు పేదరికంలో ఉన్న క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ పాఠశాలలో అవకాశం రావడం, మంచి పోష్టిక ఆహారంతో పాటు క్రీడలలో మెరుగైన శిక్షణ ఇప్పిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి,తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ పాఠశాల రాష్ట్ర కార్యదరి అలుగు వర్షిణీ కి క్రీడాకారుడు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పథకాలు సాధించిన క్రీడాకారున్ని,కోచ్ చందనగిరి రామును చరవాణి ద్వారా భారత జూడో సమైక్య కోశాధికారి బైరబోయిన కైలాష్ యాదవ్,ఓ‌మహబూబాబాద్ జిల్లా పాఠశాలల క్రీడా కార్యదర్శి సత్యనారాయణ,తెలంగాణ జూడో అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు దుపాకి సంతోష్ కుమార్, తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల పరకాల ప్రిన్సిపాల్ సమ్మయ్య,పిడి వెంకటేశ్వర్లు,విజయ్ జూడో అకాడమీ ప్రిన్సిపాల్ బాలస్వామి,పీడీ హరికిషన్,పి.ఈ.టీ రమేష్ ,తెలంగాణ జూడో సంఘం బాధ్యులు, కోచ్ లు,జూడో సీనియర్ క్రీడాకారులు,క్రీడా అభిమానులు చరవాణి ద్వారా అభినందనలు ఆశీస్సులు తెలిపినట్లు జంపయ్య పేర్కొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు 09 కేంద్రాలు..

# 2195 మంది అభ్యర్థులు



**అధికారులు.. సిబ్బందికి శిక్షణ పూర్తి**

**టీజీపీఎస్సి వెబ్ సైట్ లో అందుబాటులో అభ్యర్థుల హాల్ టికెట్లు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 13 (మేజర్ న్యూస్): జిల్లాలో గ్రూప్-2 పరీక్ష నిర్వహణకు మొత్తం 09 కేంద్రాలు టీజీపీఎస్సి ఏర్పాటు చేసి పరీక్షల విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. ఇప్పటికే అభ్యర్థుల హాల్ టికెట్లు వెబ్ సైటులో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు కలెక్టర్ దివాకర టి.ఎస్. నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ అందించారు. టీజీపీఎస్సి ఆద్వర్యంలో గ్రూప్-2 నిర్వహణకు అధికారులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 09 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి, వాటిలో కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు. ఈ పరీక్షకు జిల్లా నుంచి మొత్తం 2195 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. వీరిలో 55 మంది దివ్యంగులు అందులో 6 స్క్రైబ్స్ ఉన్నారు. అలాగే డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరిండెంట్లు, అబ్జర్వర్లు 26 చొప్పున నియమించారు.

**ఇవీ కేంద్రాలు..**

తెలంగాణ మోడల్ స్కూల్ కాలేజ్ నియర్ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ బండారుపల్లి, జీవంతరావుపల్లి ములుగు, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నియర్ మహర్షి క్యాంపస్ ములుగు, గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గట్టమ్మటెంపుల్ దగ్గర ప్రేమ్ నగర్ ములుగు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ జిల్లా ఏరియా ఆసుపత్రి ఎదురుగా ములుగు, జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ డిసిసి బ్యాంక్ ప్రక్కన ములుగు, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్, డి ఆర్ డిఏ ఆఫీస్ దగ్గర జాకారం, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ హెచ్పి గ్యాస్ ఏజెన్సీ ఎదురుగా ములుగు, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ డిఎల్ఆర్ గార్డెన్ దగ్గర ములుగు, సదానందం హైస్కూల్ నియర్ బీపీసీఎల్ పెట్రోల్ పంప్ దగ్గర ములుగు.

**అభ్యర్థులకు సూచనలు..**

పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుంది. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తారు. దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించరు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వం చేజారి చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలి. హాల్ టికెట్ పై పాస్పోర్ట్ సైజ్ ఫోటో ముద్రించి తీసుకెళ్ళాలి. ఒకే హాల్ టికెట్ ను పరీక్ష మొత్తం వినియోగించాలి. హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి, చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలి. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందు వచ్చి చూసుకోవాలి.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ ఫోన్, పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదు. చెప్పులు మాత్రమే వేసుకుని రావాలి. షూస్ వేసుకోవద్దు. సెల్ఫోన్ బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అభ్యర్థులు తీసుకువచ్చినట్లైతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళరాదు. బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదు. బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ టాటూ వంటివి పెట్టుకోవద్దు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలి. మోడల్ ఓ.ఎం.ఆర్ షీట్ల ను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలి. ఓ.ఎం.ఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలి. పరీక్ష ముగిసే వరకు అభ్యర్థులు పరీక్షా హాల్ ను విడిచి వెళ్లడానికి వీలులేదు.

**గంట ముందే చేరుకోవాలి.**

గ్రూప్-2 పరీక్ష రాసే అభ్యర్థులు వారికీ కేటాయించిన కేంద్రానికి నిర్దేశిత సమయానికంటే గంట ముందే చేరుకోవాలి. టీజీ పీఎస్ సి నిబంధనలు కచ్చితంగా పాటించాలి. ఆయా పరీక్ష కేంద్రాల్లో ఇప్పటికే సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

## విద్యతోనే ముందడుగు సాధ్యం

**అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్13,మేజర్ న్యూస్ (సూర్య): విద్యతోనే ముందడుగు సాధ్యమని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.శుక్రవారం జిల్లా కలక్టరేట్లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చైల్ వెల్ఫేర్ కమిటీ సహకారం తో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని 10వ తరగతి విద్యార్థులకు మూడు నెలల పాటు నిర్వహించే జిల్లావ్యాప్త ప్రేరణ కార్యక్రమనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానరు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, చదువు అనే నిచ్చెనతో ఎంత ఎత్తుకైనా ఎదగవచ్చునని 10 వ తరగతి విద్యార్థులు ఇటువంటి ప్రేరణ కార్యక్రమాలను సద్వినియోగ పరుచుకోవాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ టోప్పో అన్నారు. కార్యక్రమ రూపకర్త సైకాలజిస్ట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ఫలితాలను పెంపొందించుట కొరకు పరీక్షల్లో విజయం సాధించాలంటే అనే అంశంపై ఉచితంగా ప్రేరణ సదస్సులు నిర్వహించనున్నామని, విద్యార్థులు, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సద్వినియో గపర చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైల్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సుంకరనేని నాగవాణి, సభ్యులు డాక్టర్ డేవిడ్. వి .ఎలియా,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంకర పరిచారు.. మరి తారు ఎప్పుడు వేస్తారో..?

**సంవత్సరమైనా పూర్తికాని అన్నంపల్లి - దేవగిరిపట్నం తారు రోడ్డు**

**తారురోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి**

**ఎండి అమ్జద్ పాషా**



ములుగు రూరల్, డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య) : అన్నంపల్లి నుండి దేవగిరిపట్నం వెళ్ళే రోడ్డుకు కంకర పరిచి సంవత్సరం గడిచినా అధికారులు, కాంట్రాక్టర్లు తారు వేయడం మరిచిపోయారని సిపిఐ ములుగు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి అమ్జద్ పాషా ఆరోపించారు. ఈ రోడ్డుగుండా సుమారు 20 గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగిస్తారని కంకర పరిచిన రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రమాదాల్లో చేతులు, కాళ్లు విరిగి గాయాల పాలవుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరమన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని అమ్జద్ పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎండి మదార్, సుబ్బారెడ్డి, స్వామి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెల దొంగల ముఠా అరెస్ట్

దామెర సూర్య(మేజర్ న్యూస్): జల్సాలకు అలవాటుపడి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని పరకాల న ఏసీపి సతీష్ బాబు అన్నారు.దామెర పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తొమ్మిదవ తేదీన తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో కొగిలివాయి గ్రామంలో జరిగిన గొర్రెల దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తూ, వివరాలను వెల్లడించారు. ఎ1 బమ్మ తిరుపతి నిజాంపల్లి గ్రామము రేగొండ మండలం,ఎ2 అన్నిమల్ల భరత్ చల్వాయి గోవిందరావుపేట మండలం,ఎ3 వంగూరి మధు కొత్తపేట వరంగల్ వీరు చిన్ననాటి నుండె స్నేహితులు కావటంతో ఒక ముఠాగా ఏర్పడి నాటుకోళ్లు,చిల్లర దొంగతనాలు చేసి జల్సాలు చేసేవారని వీరికి రెండు సంవత్సరాల క్రితం కొత్తకొండ వికాస్ ఘట్ కేసర్ వ్యక్తి పరిచయం కావడంతో వికాస్ లాంగ్ డ్రైవ్ లో కారు బుక్ చేసుకుని మనం అందులో గొర్రెలను మేకలను దొంగతనం చేస్తే ఎవరికి అనుమానం రాదని చెప్పి కార్లను బుక్ చేసుకొని నల్గొండ చిట్యాల వైపు దొంగతనాలను చేసినారని,తర్వాత వరంగల్ లోని దుగ్గొండి, కమలాపూర్, చెన్నారావుపేట, కొయ్యూరు,గీసుకొండ, దామెర ప్రాంతాలలో 9 దొంగతనాలు చేసినారని,వీటిని హైదరాబాద్,వరంగల్ సంతలలో అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారని తెలిపారు.ఎనిమిది దొంగతనాలలో బొమ్మ తిరుపతి అన్నిమల్ల భరత్ కొత్తకొండ వికాస్ లు పాల్గొనగా మరో రెండు దొంగతనాలలో వంగూరి మధు పాల్గొన్నాడు. కోగిలవాయి గ్రామంలో గొర్రెల దొంగతనానికి వచ్చినప్పుడు గొర్రెల అలజడిని గమనించిన గ్రామవాసి జంగిలి రవి చూసి వికాస్ ను గట్టిగా పట్టుకోగా వికాస్ రాయితో కొట్టి పారిపోయినాడు. అప్పుడు కారును సెల్ ఫోనును వదిలి పారిపోగా దామెర పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. శుక్రవారం తిరుపతి మరియు భరత్,మదు వదిలి వెళ్ళిన కారును తీసుకు వెళ్లే క్రమంలో గ్రామస్తులు గమనించి పోలీసులకు సమాచారం అందించగా వారిని పట్టుకుని విచారించడంతో ముగ్గురు వ్యక్తులు నేరాలు ఒప్పుకొన్నారు. ఈ ముగ్గురు వ్యక్తుల నుండి మొత్తం మూడు లక్షల రూపాయలు, నాలుగు సెల్ ఫోన్లు,ఒకటి బెలోనా కారు, సీజ్ చేసి రిమాండ్ కు పంపడం జరిగినది. అ3 కొత్తకొండ వికాస్ పరారీలో ఉన్నాడని ఎసిపి సతీష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాయంపేట సిఐ రంజిత్ రావు,దామెర ఎస్ ఐ కొంక అశోక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హసన్ పర్తి, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సర్వే అధికారులకు ఆదేశించారు.శుక్రవారం హసన్పర్తి మండలం లోని భీమారం, పెంబర్తి గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహి స్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాల నమోదు తీరును



సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పని సరిగా లబ్ధిదారుల పేరు ఉండేలా చూడాలని తెలిపారు. సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా తగిన ప్రణాళికలు రూపొందిం చాలని సర్వే అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుక రావాలని





పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఒకచోట నివసిస్తూ ఉండి వారికి వేరొక ప్రదేశంలో స్థలం ఉన్నట్లయితే అటువంటి దరఖాస్తులను తీసుకొని వివరణలో తగిన వివరాలు నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తు వివరాలు యాప్ లో నమోదు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ ప్రసాద్, మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్, ఎంపిఓ కరుణాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుప్తనిధుల కోసం తవ్వకాలు

రాయపర్తి, డిసెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో 700 సంవత్సరాల చరిత్ర కలిగిన కాకతీయుల కాలంనాటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు పురాతన శివాలయం ఉంది. పంట పొలాల్లో గుప్తనిధుల కోసం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి పూజలు చేశారు. పసుపు, కుంకుమ గుమ్మడికాయ, కొబ్బరికాయ నిమ్మకాయలతో పూజలు చేసి గుప్తనిధుల కోసం సుమారు 8 అడుగుల లోతున గొయ్యి తీసి పూజలు చేసినట్లు ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. గోయ్యిలో అంచెలంచెలాగా గుంత తీసి గుంత నుండి గుప్తనిధులు వెలికి తీసుకున్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. సంఘటన స్థలంలో గోయి పక్కనే పాత కుండా సంబంధించిన పెంకులు ఉండడంతో కుండలో గుప్త నిధులు దొరికినట్లు గ్రామస్తులు మాట్లాడుకుం టున్నారు. గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకునీ చూస్తున్నారు. గుప్తనిధుల కోసం ఆ ప్రాంతంలో రెండు మూడు చోట్ల తోవ్వకాలు జరిపినట్లు అన్నవాళ్ళు కనిపిస్తున్నాయి 8 ఫీట్ల మేర తొవ్విన గోవిలో పెద్దపెద్ద



బండరాళ్లు సైతం పగలగొట్టిల గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాలలో అడుగుభాగం లో గుప్తనిదులు దాచిన కుండా అవశేషాలు దానికి సంబంధించిన మూత ఉండడంతో నిధులు దొరికి నట్లు గ్రామస్తులు చర్చించుకుం టున్నారు. పురాతన ఆలయాలు ఉండడంతో చుట్టుపక్క ప్రాంతాలలో గుప్త నిధులు ఉంటాయని దీని సమాచారంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం అర్ధరాత్రి తవ్వకాలు జరిపి గుప్తనిధులను స్వాహా చేశారని పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గుప్తనిధుల కోసం పూజలు చేయడంతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్న పోలీసులు

శాయంపేట, డిసెంబర్ 13, ( సూర్య న్యూస్ ) : మండల కేంద్రంలోని శ్రీ సాయి కిరాణం షాప్ లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టుకున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శాయంపేట గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు శ్రీ సాయి కిరాణం షాపులో ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు నమ్ముతున్నట్లు తెలియడంతో షాపును సందర్శించి చెక్ చేయగా రూ,, 20000 విలువదా గుట్కా ప్యాకెట్లు దొరికినట్లు తెలిపారు.దీంతో సాక్షుల సమక్షంలో గుట్కా ప్యాకెట్లు సీజ్ చేసి షాపు యజమాని బాసాని వెంకటేశ్వర్ల ను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే క్షేత్రస్థాయిలో

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలి

**సర్వే కోసం 113 మంది సూపర్వైజర్లు, 547 మంది సిబ్బంది**

**సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలనకు**

**జిల్లాస్థాయి ప్రత్యేక అధికారుల నియామకం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి, అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరి కోసం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవే శపెట్టిందని, జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో లబ్ధిదారుల నుండి దరఖాస్తుల ను స్వీకరించడం జరిగిందన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతంలో వచ్చిన దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా అప్లోడ్ చేస్తున్న సర్వే కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని, ఈ దరఖాస్తులన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ ద్వారా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపాలిటీలలో వార్డు అధికారులు పరిశీలించుటకు వారికి సంబంధిత లాగిన్స్ ఇవ్వడం జరిగిందని అన్నారు. గ్రామపంచాయతీలు ,వార్డు పరిధిలలో పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన కార్యక్రమాన్ని ఖచ్చితమైన సమాచారం సేకరించి పూర్తిచేయా లన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం మోడల్ గృహాలను అన్ని మండల కేంద్రాలలో నమూనా ఇండ్లను నిర్మించడం జరుగుతున్నన్నారు. ఇప్పటికే



జిల్లాలో 487 గ్రామపంచాయతీ 82 పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ కమిటీలు వేయడం జరిగిందని, వారిని సైతం పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనలో భాగస్వాములు చేస్తున్నామని తెలిపారు. దరఖాస్తుదారు ప్రభుత్వ సూచనల ప్రకారం బిపిఎల్ కార్డు వర్గం, ప్రస్తుత నివాస గృహానికి సంబంధించిన పూర్తి వివరాలు, కులం,చిరునామా అన్ని వివరాలతో పాటు, ప్రస్తుతం ఉన్న ఇంటి దగ్గర తీసుకున్న ఫోటో, ఇంటి పరిస్థితిపై లోపల,బయట ఫోటోలు,అలాగే కొత్తగా నిర్మించతలపెట్టిన స్థలం, దానికి సంబంధించిన పూర్తి వివరాలను మొబైల్ యాప్ లో అప్లోడ్ చేస్తున్నారని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు (5748) దరఖాస్తులను



ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందని, మిగతా దరఖాస్తులను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.సర్వే చేస్తున్న క్రమంలో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ,పట్టణ,వార్డు స్థాయిలో చేస్తున్న సర్వే వివరాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి, పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో గృహ నిర్మాణ విభాగం సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలుకు జిల్లా యంత్రాంగం పక్కాగా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని కలెక్టర్ తెలిపారు.



## నేడు సాయిబాబా దేవాలయంలో దత్త జయంతి



గణపురం రూరల్, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయం లో శనివారం దత్త జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్, ధర్మకర్త భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ దంపతులు హాజరుకానున్నారు. దత్త జయంతి సందర్భంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందని ఆలయ అర్చకులు వినయ్ తెలిపారు. దత్త జయంతి సందర్భంగా 14న పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. 15 ఆదివారం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారణ భక్తులకు భిక్ష మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు అర్చకులు వినయ్ తెలిపారు

## పశువైద్య శిబిరం మరియు మేలుజాతి దూడల ప్రదర్శన



వేలేరు డిసెంబర్ 13 సూర్య న్యూస్ : మండలము మద్దెలగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన పాల ఉత్పత్తి ఫోటి నిర్వహించారు.ఈ శిబిరంనకు ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వి.రఘు బాబు హాజరై మాట్లాడుతూ కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన వీర్యము అందుబాటులో ఉందని దీనిని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది.ఈ శిబిరంనకు మండల పశువైద్యాధికారి డాక్టర్ రణధీర్ రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది . ఈ శిబిరంలో 56 పశువులు రాగా 14ఎదుకు రాని 38దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం ఇవ్వడం జరిగింది 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయడం జరిగింది శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు. సందీప్,అయాస్,భిక్షపతి, .రజాక్ .అనిల్, జగ్గుమల్,రాజు మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# పేదవారి సొంత ఇంటి కలను నేరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

### ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలతో సర్వే జరగాలి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగాం అర్బన్, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేసేం దుకు కృతనిశ్చయంతో ఉందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయం లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు చేపట్టిన సర్వేలో భాగంగా జరుగుతున్న సర్వే తీరుపై మండల ప్రత్యేక అధికారులు, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సమాజంలో నిరుపేదలకు సొంత ఇంటి కల సాకారం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంకల్పించిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ల





నిర్మాణానికి పూనుకుందన్నారు. ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి 63420 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు వచ్చాయన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే ప్రక్రియలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా, కొత్త దరఖాస్తులకు వెసులుబాటు కల్పించాలన్నారు .ఇందిరమ్మ కమిటీ సభ్యులను సర్వేలో భాగస్వాములను చేయాలని, గ్రామ స్థాయిలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, సర్వే కి సంబందించిన వివరాలతో గ్రామాల్లో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన పత్రాల ఆధారంగా యాప్ లో దరఖాస్తుదారుల వివరాలను నమోదు చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇల్లు ఇవ్వడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. స్థలం కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు . మండలాల వారీగా జరుగుతున్న సర్వే ప్రక్రియ గురించి ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. సమీక్ష సమావేశంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, ఘనపూర్ స్టేషన్ ఆర్డీవో వెంకన్న, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, హౌసింగ్ ఈఈ దామోదర్ రావు, డిప్యూటీ సీఈఓ సరిత, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీఎం గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పెరట్లో గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

హనుమకొండ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య : సులభంగా డబ్బు సంపాదన కోసం ఇంటి వాకిట్లో సిరిమల్లె చెట్టు అనే తరహాలో ఒక వ్యక్తి తన ఇంటి పెరట్లో గంజాయి మొక్కల పెంపకం చేపట్టిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు . వివరాల్లోకి వెళ్లితే సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో లోని శాయంపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న అట్ల వెంకట నర్సయ్య వ్యవసాయ కూలీగా పనిచేస్తూనే మరింత సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. ఇది కోసం వెంకట నర్సయ్య తన ఇంటి పెరట్లో ఐదు అడుగుల గంజాయి మొక్కలు పెంపకం చేపట్టి వాటిలో కొన్ని మొక్కలను ఎండబెట్టి విక్రయించేందుకు సిద్దమైనాడు. నిందితుడు గంజాయి మొక్కలను పెంపకం చేపట్టినట్లుగా యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు సమాచారం రావడంతో ఇన్స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివ కేశవులు గంజాయి పెంపకం చేస్తున్న ఇంటిలో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ బృందం తనిఖీ చేయడంతో ఇంటి పెరట్లో గంజాయి



మొక్కను గుర్తించారు. సదరు మొక్కలను పెంపకం చేపట్టిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. నిందితుడి పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఆర్. ఎస్.ఐలు పూర్ణ, మనోజ్,నాగరాజు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బొందయ్య రాజీనామాను ఆమోదించిన మార్కెట్ కమిటీ

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్13,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మా ర్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్య శిరీష్ రెడ్డి అధ్యక్షతన మార్కెట్ కమిటీ శుక్రవారం సమావేశమయ్యారు.ఈ సందర్బంగా మార్కెట్ యార్డులో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులపై తీర్మాణాలు చేశారు. అందులో మా ర్కెట్ గోడకు ఆనుకుని రోడ్డు వైపు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, కార్యాలయంపైన సమావేశపు హాలు నిర్మాణం గోదాములకు మరమ్మ త్తులు ,ఖాళీగా ఉన్నప్రదేశంలో సీసీ వేయించుట, కార్యాలయం ముందున్న క్రయ,విక్రయాల పాత షెడ్డును పొడగించుట,లైసెన్స్ లేకుండా వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకొనుట అలాగే వారిని లైసెన్స్ తీసుకోమని చెప్పుట గురించి తీర్మానాలు చేయడం జరిగిందని చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ జన్ను భాస్కర్ తెలిపారు. అదేవిధంగా ఈ సమావేశంలో డైరెక్టర్ కాసాని బొందయ్య రాజీనామాను ఆమోదించినట్లు చైర్ పర్సన్ తెలియజేశారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ నూకల ఐలయ్య,డైరెక్టర్లు మాచర్ల కుమార స్వామి, మారపాక వసంత్,నీల వెంకటేశ్వర్లు,భూక్య సురేష్,బాస్కుల కిరణ్, ఇల్లందుల బాబు,గోలిశ్రీనివాస్,వెల్మజాల రాంరెడ్డి, పాల్గొన్నారు.





## నేడు మండల కేంద్రంలో

# మహా దివ్య పడిపూజ

### మహా అన్నదానం

### భారీ ఏర్పాట్లు చేస్తున్న నిర్వాహకులు



గణపురం డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: నేడు శనివారం గణపురం మండల కేంద్రంలో మహా దివ్య పడిపూజ నిర్వహించనున్నారుఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు సూర్యదేవర కార్తీక్ కన్నె స్వామి ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటలకు మహాదివ్య పడిపూజ కార్యక్రమం ప్రారంభం కానుంది. హనుమకొండ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు గురుస్వామి పద్మనాభ గురుస్వామి చేతుల మీదుగా పడిపూజ నిర్వహించనున్నారు. మహా దివ్య పడిపూజ అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పడి దాత సూర్యదేవర కార్తిక్ కన్నె స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తులు గ్రామస్థులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన డైట్ కార్యక్రమంపై అవగాహనా సదస్సు



కన్నాయిగూడెం, డిసెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య ): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో రేపు నిర్వహించనున్న నూతన డైట్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మండల ప్రత్యేక అధికారి ఏపీడీ వెంకటనారాయణ ఆదేశించారు. మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్లు మరియు పంచాయతీ కార్యదర్శులు, హాస్టల్ నిర్వాహకులతో మండల ప్రత్యేక అధికారి అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారి సమక్షంలో వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించాలన్నారు.ప్రజా ప్రతినిధులను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోజు అందించే మెనూలను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు

## సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి

# తక్షణమే రెగ్యులర్ చేయాలి




### సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 13 (మేజర్ న్యూస్): సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి తక్షణమే రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రేగుల సహదేవ డిమాండ్ చేశారు. గురువారం సమ్మెలో ఆయన పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నాలుగో రోజు నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలో గతవారం నుండి జరుగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరవధిక సమ్మె కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19323 మంది ఉద్యోగస్తులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, గత సంవత్సరం వరంగల్ లోని ఏకాశీల పార్క్ యందు సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు సమ్మె చేస్తున్న దీక్ష శిబిరానికి మద్దతు తెలపడానికి వచ్చిన ఆనాటి టిపిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి నేటి ముఖ్యమంత్రి తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో వస్తే వంద రోజులలో మిమ్మల్ని సచివాలయానికి పిలిపించి టీ త్రాగే సమయంలో ఉద్యోగస్తులందరిని రెగ్యులర్ జీవో ఇచ్చి పంపిస్తామని తెలిపిన ముఖ్యమంత్రి ఎందుకు మర్చిపోయారో తెలియడం లేదని రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సహదేవ్ అన్నారు. పే స్కేల్ వచ్చేంతవరకు మన యొక్క లక్ష్యాన్ని చేరింతవరకు నిష్క్రమంచే లేదని ముక్తకంఠంతో తెలియజేస్తూ ఏ అధికారి భ్రయభ్రాంతులకు గురిచేస్తే వెనకడుగు వేసేదేలేదని రాష్ట్ర నాయకత్వం మీ వెంబడి ఉంటుందని అలాంటి అధికారులు ఎవరైనా హెచ్చరిస్తే క్షమించే పరిస్థితి లేదని మేము మా కడుపులు మండుతుంటే నిరవధిక సమ్మెలు చేస్తే సమ్మె చేస్తున్న దిక్షాస్థలికి వచ్చి బెదిరిస్తున్న అధికారులు వారి ప్రతాపం చూపించడం ఎంతవరకు సమంజసము అర్థం కావడం లేదని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ నిరవధిక సమ్మె తెలంగాణ ఉద్యమం వలే ఉప్పొంగే విధంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల కార్యచరణ ప్రణాళిక ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.రాజయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ఏపీఓ హేమ పటేల్, మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, బి.విష్ణు, సహాయ కార్యదర్శిలు వసంతలక్ష్మి, విష్ణు, కార్యవర్గ సభ్యులు సుజాత, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి, లలిత, దేవి, రమేష్ సమన్వయకర్తలు రాజశ్వరి, ప్రవీణ్, దేవేందర్, ప్రవీణ్, చిరంజీవి, భాగ్యలక్ష్మి, కేజీబీవీ టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కాంప్లెక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## 17న జరిగే ఉపాధ్యాయుల ధర్నాను

# విజయవంతం చేయాలి

చిట్యాల, డిసెంబర్ 13 మేజర్ న్యూస్: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరి ష్కరించాలని కోరుతూ ఈ నెల 17న హైదరాబాదులో నిర్వహించే ధర్నాల విజయ వంతం చేయాలని టి పి యు ఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కానుగుల రఘుపతి గోపగాని భాస్కర్ లు కోరారు. శుక్రవారం మండలంలోని జెడల్ పేట ఉన్నత పాఠశాలలో టిపియుఎస్ మండలం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భోజన విరామ సమయంలో ధర్నా పోస్టర్ ను పాఠశాల ప్రధానో పాధ్యాయులు వా సంతీ ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు సిపిఎస్ ను రద్దు చేసి, పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలు, పి ఆర్ సి అమలు చేయాలని, బకాయిల నుచెల్లించాలని వారు కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు హైదరాబాదులో నిర్వహించే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్, జిల్లా బాధ్యులు ఎదుల మనోహర్, బుర్ర సదయ్య, మధు, రఘుపతి, ఉపాధ్యాయులు లక్ష్మి, రజిత, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టేషన్ ఘనపూర్,డిసెంబర్13,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 50 మంది పదవతరగతి విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు రాజి రెడ్డి శుక్రవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని కష్టపడి చదివి ఉన్నత స్థానం చేరుకోవాలని అన్నారు. పనికిరాని విషయాలపై మనసుపెట్టి సమయం వృధా చేసుకోవద్దని, పదవ తరగతిలో హైయెస్ట్ మార్కులు సాధించడానికి కృషి చేయాలి అన్నారు. అత్యధిక మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 5000 లు,ద్వితీయ 3000 లు, తృతీయ 2000 వేల రూపాయలు బహుమతులు అందిస్తామని తెలిపారు. వార్షిక పరీక్షల సమయంలో ఎగ్జామ్ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. గతంలో పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పరీక్ష మెటీరియల్ అందిదుంచామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే రమేష్, ఉపాధ్యాయులు గాజుల రవి, ఎం యాదగిరి, ఏం వసంత కుమారి, వి రాధాకృష్ణ , జీ ఫకీర్ దాస్, ఈ రమేష్ ,టి లక్ష్మి ప్రసాద్, సర్వర్ పాషా, ఎం శ్రీదేవి, సురేఖ, శర్మ, కే రజనీ,టి అరుణ, కే ఉమారాణి పాల్గొన్నారు.



## క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి

### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలన్నారు. క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు. అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీధర్ రెడ్డి, పాస్టర్ ఐజాక్ హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్ లు, క్రైస్తవ పాస్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ఆక్వా కల్చర్ స్కీమ్‌ను

## సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



గీసుగొండ డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కేంద్ర ప్రభుత్వ పథకం పి ఎం ఎం ఎస్ వై ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు.శుక్రవారం మండలంలోని వంచనగిరి లోని చేపల చెరువును జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అగ్రికల్చర్ కి ప్రత్యామ్నాయంగా ఆక్వా కల్చర్ ని పెంపొందించేందుకు గాను చిన్న రైతులు యొక్క ఆర్థిక ప్రమాణాలు పెంచేందుకు కేంద్ర ప్రభుత్వంచే పి ఎం ఎం ఎస్ వై పథకం క్రింద చెరువులు తవ్వడానికి జిల్లా స్థాయి కమిటీ పర్మీషన్ ఇవ్వడం ద్వారా ఫ్రెష్ వాటర్ ఆక్వా కల్చర్ సర్టిఫికెట్ ఇస్తామని అన్నారు.అందులో భాగంగా శుక్రవారం జిల్లా స్థాయి కమిటీ అధికారులతో పాటు చెరువులు తవ్వుటకి క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. కలెక్టర్ వెంట గీసుగొండ తహసీల్దార్ రియాజుద్దీన్,జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి డిసెంబర్13 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం మైనింగ్ శాఖ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన మైనింగ్ టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని జిల్లాలోనివివిధ మండలాల తాహసిల్దార్లు,జిల్లా పోలీసు అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో మైనింగ్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఆర్డీవోలు,కమిషనర్ ఆఫ్ పోలీస్, మైన్స్ అండ్ జువాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఇరిగేషన్,జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్, ఆయా మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలతో కమిటీలుగా ఏర్పాటు చేసి జిల్లాలో నిర్వహిస్తున్న మైనింగ్ అనుమతుల వివరాలు పనిచేస్తున్న మైనింగ్





మరియు మూసివేయబడిన మైనింగ్ ల నివేదికలను తయారు చేసి సమర్పించవల్సిందిగా ఆదేశించడమైనది అన్నారు.అట్టి నివేదికలు ఇప్పటి వరకు సమర్పించబడలేదని అధికారులతో సమీక్ష నిర్వహించి ఈ రోజు సాయంత్రం వరకు నివేదికలు సమర్పించవలసినదినదిగా సంబంధిత అధికారులను ఆదేశించడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకులాల విద్యాలయాల సంక్షేమ వసతి గృహాల్లో రేపు జరగబోయే డైట్ చార్జీల పెంపు ప్రత్యేక కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను,విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించి ప్రత్యేక కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత మండల తాసిల్దార్లను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎడి మైన్స్ రవి శంకర్,వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి,జి డబ్ల్యూ ఎం సి డిప్యూటీ కమిషనర్ కృష్ణా రెడ్డి, సంబంధిత మండలాల తహసీల్దార్లు,ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గాన్ని సమష్టిగా అభివృద్ధి చేద్దాం



### సోలార్ పవర్ ప్లాంట్ , డెయిరీ ఫాం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ లో మహిళలకు శిక్షణ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

హనుమకొండ, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేద్దామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్లో శుక్రవారం వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై రెండు జిల్లాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి పథంలో నడిపించేందుకు రెండు జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు కృషి ఎంతో అవసరమని అన్నారు. జిల్లాల్లో మహిళా సాధికారతతో చేపట్టే కార్యక్రమాలను మెప్మా, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ మహిళలను ఉపాధి అవకాశాలు పెంచుటకు నియోజకవర్గ అభివృద్ధికి సోలార్ పవర్ ప్లాంట్, డెయిరీ ఫామ్ ఏర్పాటు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో మహిళలకు శిక్షణ నిమిత్తం ఉపాధి అవకాశాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయవలసినదిగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కలెక్టర్లను కోరారు. ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు సముచిత స్థానం కల్పించుటకు మహిళా సాధికారత సాదించుటలో భాగంగా డెయిరీ ఫామ్ ఏర్పాటుకు దిశా నిర్దేశం చేయవలసిందిగా కలెక్టర్లను కోరారు. పరకాల నియోజక వర్గ అభివృద్ధికి మండలానికో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వ భూములను గుర్తించుటకు తహసీల్దార్ల కు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కలెక్టర్లను కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల ఉత్పత్తి ఎంతైనా అవసరమని, ప్రజలకు నాణ్యమైన పాలు అందించుటకు, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు డెయిరీ ఫాం అవసరముందని అందుకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా కలెక్టర్లను కోరారు. ఊకల్, సంగెం,కాపుల కనపర్తి సొసైటి సభ్యులతో ములుకనూర్ డెయిరీ ని సందర్శించడమైనదని , అందులో దాదాపు 20 వేల



మంది మహిళలు విజయవంతంగా డెయిరీ ఫాంను నడిపిస్తున్నారని తెలిపారు. తద్వారా రోజుకు దాదాపు 60 నుండి 70 వేల పాలు ఉత్పత్తి చేసి హైద్రాబాదు తరహాలో వివిధ ప్రాంతాలకు పాలు సరఫరా చేయగలుగుతున్నారని అదే తరహా లో నియోజక వర్గం అభివృద్ధి కి కలెక్టర్ల తో పాటు జిల్లా యంత్రాంగం కృషి చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనవరి 7న కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుటకు గాను చైతన్యం, ఉత్సాహవంతులైన మహిళలను ఎంపిక చేయుటకు పరకాల నియోజకవర్గంలోని మండలాల వారిగా 500 మందిని ఎంపిక చేసి నివేదికలు సమర్పించవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య మాట్లాడుతూ మండలాల వారిగా డెయిరీ అభివృద్ధికి, ఉపాధి అవకాశాలు పొందుటకు జిల్లాలో మిర్చి అనిమల్స్ నివేదికలను సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ , వరంగల్, హనుమకొండ డిఆర్డివోలు కౌసల్యాదేవి, శ్రీను, ఎల్డిఎం రాజు, శ్రీనివాసులు, టి జి ఐ ఐ సి జోనల్ మేనేజర్ స్వామి,రెండు జిల్లాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తుదారుల పూర్తి వివరాలను

# యాప్‌లో పక్కాగా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్, డిసెంబర్ 13 ,మేజర్ న్యూస్ సూర్య: దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 20, 2వ వార్డుల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సమాచారం అడిగి తెలుసుకున్నారు. సొంత స్థలం ఉందా, ప్రస్తుతం ఉంటున్న ఇల్లు ఎవరిది, ఖాళీ స్థలం ఉంటే ఎక్కడ ఉంది,అందుకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే దరఖాస్తుదారుల పూర్తి వివరాలను యాప్ లో పక్కాగా నమోదు చేయాలని సూచించారు.సర్వే చేపట్టే వార్డులకు సంబంధించిన దరఖాస్తు దారులకు ముందుగానే సమాచారాన్ని అందించాలన్నారు. నియమ నిబంధనలను పాటిస్తూ ఎటువంటి తప్పులు లేకుండా సరైన విధంగా సమాచారాన్ని సేకరించి, ఆన్లైన్లో నమోదు చేయాలని సర్వేయర్ లను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా సర్వే వేగవంతం అయ్యేందుకు సంబంధిత పత్రాలను దరఖాస్తుదారులు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్, తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణపై కేటీపీపీలో జేఏసీ నిరసన




గణపురం రూరల్, డిసెంబర్ 13 మేజర్ న్యూస్ సూర్య: విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణపై శుక్రవారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కేటిపిపిలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయిం ట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఉత్తర ప్రదేశ్, ఛత్తీస్గఢ్ లలోని విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించాలనే నిర్ణయానికి వ్యతిరే కంగా ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రైవేటైజేషన్ వ్యతిరేక' దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం సర్వీస్ బిల్డింగ్ ఎదుట జరిగిన సమావేశంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలను ప్రైవే టీకరిస్తే ఆ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతోపాటు పేదలకు బలహీన వర్గాలకు ఇస్తున్న విద్యుత్ క్రాస్ సబ్సిడీలు ఎత్తివేస్తారని ఆరో పించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులం దరూ ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళన భాగంగా ఈనెల 19న కూడా నిరసన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నిరసన కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు.

# ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

కాటారం, డిసెంబర్ 13, మేజర్ సూర్య న్యూస్: ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కాటారం మండలం విలాసాగర్ గ్రామ శివారులోని శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గుమ్మల్లపల్లి, విలాసాగర్ గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ద్విచక్ర వాహన ఢీకొని అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా పడింది.ఈ ప్రమాదంలో అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఐలి శ్రీనివాస్ తలకు బలమైన గాయాలైనవి లక్ష్మికి కాళ్లకు చేతులకు గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. ధర్మసాగర్ గ్రామంలో దశదినకర్మకు అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఐలి శ్రీనివాస్ బొమ్మపూర్ గ్రామానికి చెందిన లక్ష్మిని తో కలిసి ద్విచక్ర వాహనంపై ధర్మసాగర్ గ్రామానికి వచ్చి వెళ్తుండగా ప్రమాణం సంబంధించింది అతని దూర బంధువు బొమ్మ పూర్ గ్రామానికి చెందిన లక్ష్మిని తన వెంట తీసుకొని కాటారం వైపు వస్తుండగా ప్రమాదం సంభవించింది వెంటనే 108 వాహనం వచ్చి భూపాలపల్లి ఆసుపత్రికి తరలించారు గుమ్మళ్ళపల్లి నుండి విలాసాగర్ వరకు రోడ్డును గుత్తేదారు మధ్యలోనే వదిలిపెట్టి వెళ్లడం వలన ప్రమాదాల సంభవిస్తున్నవి రోడ్డుపైన కంకర తేలి రాకపోగాలకు ఇబ్బంది కరంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ రోడ్లు పూర్తి చేయించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.





## మూడు వేల వ్యాసాల రికార్డు లో కామిడి



చిట్యాల, డిసెంబర్ 13 మేజర్ న్యూస్: మండలం లోని జడలపేట గ్రామానికి చెందిన తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్ రెడ్డి వివిధ అంశాలపై వ్యాసాలు రాసిన అతి కొద్ది మంది రచయితలలో అరుదైన ఘనత సాధించారు. తాజాగా సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన పట్టేదెవరికి వ్యాసం రాసి ఆయన మూడు వేల వ్యాసాలు రాసిన వారి జాబితాలో చేరారు. భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం జడల పేట గ్రామంలో పుట్టి ప్రస్తుతం మహాముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ బయాలజీ టీచర్ గా పని చేస్తున్నారు. రక్త ధాతగా అవయవ ధాతగా, ప్రతీ సమకాలీన సమస్య ల మీధ తన కలాన్ని ఎక్కు పెడుతూ నిరంతరం వార్తల్లోని వ్యక్తిగా నిలుస్తూ వున్నారు. ఇప్పటి వరకు అనేక సామాజిక వ్యాసాలు పుస్తక సమీక్షలు, మరి కొన్ని కవితలు రాసారు. ఆధ్యాత్మిక వ్యాసాలు, సామాజిక మాధ్యమాలు, ఆహారపు అలవాట్లు, చదువు ప్రాముఖ్యత, ప్రముఖుల జయంతి, వర్ధంతి, ప్రతిజ్ఞ చేద్దాం, వివిధ ముఖ్య దినముల ప్రాముఖ్యత, పర్యాటక ప్రదేశాలు, రక్త దానం, అవయవ దానం వ్యాసాలు అత్యంత ప్రజాదరణ పొందాయి. ఆయన ప్రజాస్వామ్య విలువలు వంటి తదితర అంశాలపై వ్యాసాలు రాశారు.

## మిరియాల వెంకన్న కుమారుడు విష్ణ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన మాజీ ఎమ్మెల్యే



నర్సింహులపేట డిసెంబర్ 13 సూర్యా మేజర్ న్యూస్. మిరియాల వెంకన్న కుమారుడు విష్ణ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. మండల కేంద్రానికి చెందిన మిరియాల వెంకన్న కుమారుడు విష్ణ కాంట్రాక్టర్ ఏఈవోగా కౌసల్యదేవుపల్లి సెక్టార్లు లో పనిచేస్తున్నాడు పెండ్లి వేడుకలకు హాజరయ్యేందుకు నర్సంపేటకు వెళ్ళగా మాదన్నపేట చెరువు కట్ట మీదుగా కారులో ప్రయాణం చేస్తుండగా కారు చెరువు వద్ద అదుపు తప్పి చెరువులోకి దూసుకుపోయి కారులోనే మునిగిపోయి మరణించినారు. తండ్రిగారైన మిరియాల వెంకన్న మరియు కుటుంబ సభ్యులను ఓదార్చి విష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్, వైస్ ఎంపీపీ జాతు దేవేందర్, నరసింహుల పేట గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్, కర్ల నాగన్న, బండి రమేష్, నరసింహారెడ్డి, అలవాల నవీన్, భారీ లింగన్న, మూడవ వెంకన్న,కొత్త రవీందర్ రెడ్డి, డి రాము తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



రాయపర్తి,డిసెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన నాయకులు బోగేల్లి సంపత్ రావు కుమారుడు శశిధర్ రావు – చరణ్య వివాహ వేడుక ఉప్పరపల్లి కల్యాణ లక్ష్మి గార్డెన్ లో జరగగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీామ్,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,వంగళ నర్సయ్య, ఆశ్రఫ్ పాషా, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్

# విజయవంతం చేయాలి

### 715 పెండింగ్ చేసిన పరిష్కారానికి మూడు బెంచ్ లు ఏర్పాటు

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ వి పి సూర్య చంద్రకళ

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 13 (మేజర్ న్యూస్): ఈనెల 14న నిర్వహించ తలపెట్టిన జాతీయ లోక్ అదాలను విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎస్ వి పి సూర్య చంద్రకళ కోరారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ ను ములుగు జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని ఎస్. వి. పి. సూర్య చంద్ర కళ చైర్ పర్సన్ -కమ్ - జిల్లా ప్రధాన న్యాయమూర్తి ములుగు, టి. కన్నయ్య లాల్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, ములుగు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరం కేసులు, ట్రాఫిక్ ఈ ఛాలన్ కేసులు, ప్రీ - లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయుచున్నాము. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరచి, రాజీ కుదుర్చుకొని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేస్తున్నాము. రాజీపడదగు కక్షిదారులు తమ తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేస్తున్నాము.

ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ , ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ , న్యాయవాదులతోనూ , బ్యాంక్ మరియు చిట్ ఫండ్ మేనేజర్లతోనూ వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాం. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు మన ములుగు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 715 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేస్తున్నాము. వీటిలో 715 కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాము. వీటిలో క్రిమినల్ 137, ఎన్.ఐ. యాక్ట్ -05, ఎం.ఎ.సి.టి -28, వివాహ సంబంధిత -09, అదర్ సివిల్ -65, ఈ పెట్టి కేసులు -35, ట్రాఫిక్ చాలాన్ కేసులు 82, డిజాస్టర్ మేనేజమెంట్ యాక్ట్ 354 కేసులు, అలాగే ప్రి-లిటిగేషన్ బ్యాంకు/బి యస్ ఎన్ ల్ -624, జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు 3 బెంచీలను ఏర్పాటు చేయడము జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో వివిధ జిల్లాల పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదుల పాత్ర, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయం. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, ఏదేని న్యాయ సహాయంకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓవర్ లోడ్ లోఓల్టేజి సమస్యల పరిష్కారమే లక్ష్యం

### విద్యుత్తు శాఖ డిఈఈ వై రాంబాబు

స్టేషన్ ఘనపూర్,డిసెంబర్13,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ టౌన్లో రాబోయే వేసవి కాలంలో ఓవర్ లోడ్, లోఓల్టేజ్ సమస్య నివారణకు శాశ్వత పరిష్కారం కోసం అడుగులు వేస్తున్నామనివిద్యుత్తు శాఖ డిఈఈ వై రాంబాబు అన్నారు.శుక్రవారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పెదమ్మ గుడి సమీపంలో ఎస్ఎస్ 169/100కేవిఎ విద్యుత్ నియంత్రిక కు అనుసంధానంగా 100కేవిఎ సామర్థ్యం కలిగిన మరో అదనపు విద్యుత్ నియంత్రికను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా డిఈఈ మాట్లాడుతూ డివిజన్ కేంద్రంలో మిగిలి ఉన్న విద్యుత్ సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి సమస్య లేని పట్టణంగా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. అందుకు సిబ్బంది పని చేసే ప్రాంతంలో నివాసం ఉంటున్న వినియోగదారులకు సేవలందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రముఖ రచయిత లాయిస్ హోవెస్ చెప్పిన విధంగా ఆలోచనా విధానం మారితేనె జీవితంలో మార్పు వస్తుందన్నారు. మన జీవితాన్ని నిర్దేశించే వి మనం చేసే పనులు మన పనులను నిర్దేశించేవి మన ఆలోచనా విధానం ,గొప్ప ఆలోచనలు చేసేవారే గొప్ప పనులు చేయడానికి పూనుకుంటారన్నారు. వారివల్లే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అధమ స్థాయి ఆలోచనలు చేసేవారు తమ జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా సమాజానికి నష్టం కలిగిస్తారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరి జీవితం



మారాలంటే వారి ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఇన్చార్జ్ లక్ష్మి నారాయణ,ఘనపూర్ టౌన్ ఏఈ పి.శంకర్,సబ్ ఇంజనీర్ బి.హరిత,ఫోర్మెన్ వై.రాజేందర్,లైన్ ఇన్స్పెక్టర్ ఓ.యాదగిరి,లైన్మెన్ వి.శ్రీదర్,శ్రీను ,కుమార్,ప్రజాప్రతినిధులు, వినియోగదారులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి

# భూమి పూజ

రాయపర్తి,డిసెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న భారత రాష్ట్ర సమితి మండల పార్టీ కార్యాలయానికి శుక్రవారం బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి భూమి పూజ కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జన్నపేట గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం బృందం



నర్సింహులపేట డిసెంబర్ 13 సూర్యా మేజర్ న్యూస్. బొజ్జన్నపేట ఇంటింట సర్వే నిర్వహించి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం బృందం. మండలంలోని అన్ని గ్రామాలలో సిపిఐ బృందం సర్వే నిర్వహించుతున్నట్లు వారు తెలిపారు అందులో భాగంగానే బొజ్జన్న పేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిరుపేదలకు ఇల్లు, వృద్ధాప్య, వితంతు పింఛన్లు, రైతులకు ఒక ఎకరాకు ఒక సంవత్సరానికి రైతు భరోసా సాయం కింద 15000 వేల రూపాయలు ఇస్తామని ఎగరామ పెట్టిందని ఎద్దేవా చేశారు.18 సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు 2500 ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికీ నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో అనేక సమస్యలు తిష్ట వేసినప్పటికీ ప్రధాన సమస్యగా రవాణా వ్యవస్థ జిల్లా కేంద్రం నుండి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం లేకపోవడం భూ సమస్యలు వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు వృద్ధులకు విదంతులకు కొత్త పెన్షన్లు రైతుబంధు రుణమాఫీ వీధిలైట్లు డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని బృందానికి వివరించారు సమస్యల పరిష్కార సాధనకై ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బానోతు సర్వన్ మందుల యాకుబ్ కురంది సురేష్ తదితర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యున్ని కలిసిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి




వర్ధన్నపేట13డిసెంబర్(మేజర్ న్యూస్ సూర్య); ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం ఎస్సీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాజేందర్ ను వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ఎస్సి మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె దేవానంద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల్లో వివిధ వర్గాలచే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎస్సీలకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని కోరారు.ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అట్టడుగు స్థాయిలో ఉన్న ఎస్సీ ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా ఎదిగే విధంగా ఇప్పుడు అవలంబిస్తున్న ఆర్థిక ప్రణాళికలను పరిశీలించి ఇంకా మెరుగుపరిచే విధంగా ప్రయత్నం చేయాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి



రాయపర్తి,డిసెంబర్ 13(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన నాయకులు బోగేల్లి సంపత్ రావు కుమారుడు శశిధర్ రావు - చరణ్య వివాహ వేడుక ఉప్పరపల్లి కల్యాణ లక్ష్మి గార్డెన్ లో జరగగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్,మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి,వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,వంగళ నర్సయ్య, ఆశ్రఫ్ పాషా, ఎల్లస్వామి పాల్గొన్నారు.

## సీఎం కప్ జిల్లా స్థాయికి ఎంపికైన శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు

**విద్యార్థులను సన్మానించిన కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్**



కేసముద్రం,డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు మండల స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ జాన్స్ హైస్కూల్ లో గురువారం నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో ఖో ఖో విభాగంలో పాఠశాలకు చెందిన బి.అనిరుద్, వి.భరత్, వి.నగేష్, కె.ప్రణయ్, హర్షిత్, వి.అజయ్ లు ఉత్తమ ప్రతిభ కనబరచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను కరస్పాండెం ట్ యాకాంతం గౌడ్ అభినందించి,ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, పీఈటీలు డి.లక్ష్మణ్,బి.రమేష్ పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం శ్రీకాంత్

**శ్రీకాంత్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు**

**- బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్**



దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింత శ్రీకాంత్ (25) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై దేవరుప్పుల నుండి ధర్మాపురం వెళ్తుండగా మార్గం మధ్యలో అన్నగా కొత్తవాడ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి తాటి చెట్టుకు ఢీకొట్టుకుని మరణించాడు. విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి నాయకులు చింత యాదగిరి బాషిపాక అబ్బయ్య బాషిపాక యాదగిరి చింత పరశురాములు గుండె రమేష్ ఉప్పుల పరుశురాములు ఉప్పుల సంజీవ్ జలగం నరేష్ ఉప్పుల సామ్రాట్ జోగు ప్రదీప్ జోగు కిరణ్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు



**మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి**

**కల్వలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే ప్రారంభం**

కేసముద్రం,డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ మధు సూదన్ రాజు, ఎంపీడీవో క్రాంతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, ఎంఈఓ కాలేరు యాదగిరి, సీనియర్ నాయకులు బండారు దయాకర్, బండారు వెంకన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వే ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హామీలలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలు అందరికీ విడుతలవారీగా ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు.విడతల వారిగా అందరికీ ఇల్లు వస్తాయని ఎవరు ఆందోళన చెందవద్దని,ముందుగా దరఖాస్తు చేసుకున్న వారిలో ఇల్లు లేకుండా ఖాళీ స్థలం ఉన్న పేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు వస్తాయని, తర్వాత ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మంజూరు చేయడం జరుగుతుందని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,నాయకులు కొంతం శ్రీను, గంట రామ్మోహన్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, కొమ్మాల జయిందర్ రెడ్డి, పెద్దగాని రవి, బొడ్డు బిక్షం, చింత నూరి చిన్న వెంకన్న, దేవరబోయిన రాజు, మేక వెంకట్ రెడ్డి, గ్రామ పంచా యతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి, కారోబార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్రశిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**సమ్మెలో ఉన్న వారితో చర్చలు**

**జరిపి సమ్మె విరమింపజేయాలి**

**టిఎస్ యూటిఎఫ్ డోర్నకల్ మండల శాఖ విజ్ఞప్తి**

డోర్నకల్ డిసెంబర్ 13: మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని రెగ్యులరైజేషన్,ఉద్యోగభద్రత, కేర్ టేకర్ల నియామకం తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సమ్మె చేస్తున్న వారితో చర్చలు జరిపి పోరాటాన్ని విరమింపజేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వివేక్,డోర్నకల్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్.అజీజ్ శివప్రసాద్ లు శుక్రవారం డోర్నకల్ మండలకేంద్రంలోని యం.ఆర్.సి ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కెజివిబి యూఆర్సి,యంఆర్సీ లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమ్మెలో ఉన్నందున బాలికల విద్యకు, యంఆర్సీ కార్యాలయంలో పనులకు ఆటంకం కలుగుతుందని ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ సంఘాలతో చర్చలు జరిపి డి.ఎ,పి. ఆర్ .సి, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు జిల్లా నాయకులు నిజామియా రామకృష్ణ,అమీన్,సాహెబ్ అలీ, రాములు,సీతరాములు, లక్ష్మి ప్రసాద్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

# వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం





కురవి డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో నిర్వహించారు.ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగలి జనార్దన్ రెడ్డి, ధరావత్ రజిత, గడీల భిక్ష పతి, ప్రొద్దుటూరి సత్యనారాయణ, భూక్య శక్రు, గుగులోత్ సోమ్లా, వెంపటి శ్రీను, టి.వెంకటేశం గౌడ్, కాసుల మల్లికార్జున్, రెడ్యాల శ్రీనివాస్ లు ప్రతిజ్ఞ అనంతరం సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ కమిటీ చైర్మన్ గా కొర్ని రవీందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.అనంతరం దేవస్థానం సన్నిధిలో గల చైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ని రవీందర్ రెడ్డి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.పాలక మండలి సభ్యులను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,గుంద్రాతిమడుగు సొసైటీ చైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి,చందు నాగన్న,నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కొర్ని కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య దిలీప్,జనార్దన్,మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి,,యూత్ మండల అధ్యక్షులు దడిగల శరత్, ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి



పరకాల రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్: పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్ట జీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం హనుమకొండ జిల్లా రెండవ, మహాసభలు డిసెంబర్ 14, 15వ, తేదీలలో హసన్ పర్తి లో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని అమర దామంలో సిపిఎం మహాసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జిల్లాలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు పేదలు మహిళలు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.కేంద్రంలో బిజెపి గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాళ తీశాయి. విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి. ప్రజలు చెమటోర్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబడుతుంది. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు, రాష్ట్రాల హక్కులపై రాజ్యాంగం పై దాడి చేస్తుంది. దేశ సంపదను కొల్లగొడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి భారం మోపుతుందని, అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు కోసం జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, ఒర్సు చిరంజీవి, మాటూరు సతీష్, బి.నిఖిల్ లు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అడుప మహేష్

**అందులను ఆదరించాలి**

**- మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్**



వరంగల్ టౌన్, డిసెంబర్ 13, అందులకు ఆర్థికంగా సహాయం చేసే ఆదుకోవాలని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ కోరారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద గురువారం రాత్రి ఓఅందుడు తన మధురమైన గానంతో జానపద పాటలు పాడుతూ బిక్షేటన చేయగా ఎవ్వరు అతనికి సహాయం చేయకపోగా కనీసం చూసిన పాపాన పోలేదు. అదే సమయంలో అటువైపు వెళుతున్న అడుప మహేష్ అంధుడిని చూసి రూ. 1000/- ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం అతడి కుటుంబ వివరాలు అడిగి తెలుసు కున్నారు. మాలాంటి వారు చాలామంది ఉన్నారని సినిమా జానపద పాటలు, మిమిక్రీ ద్వారా వచ్చే కొద్దిపాటి డబ్బులతో తమ పొట్ట నింపుకుంటామని అందుడు తెలపడంతో మహేష్ చలించిపోయారు. అందుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి, న్యాయం జరిగే విధంగా తన వంతు సాయం చేస్తానని మహేష్ హామీ ఇచ్చారు.

# అనారోగ్య సమస్యలతో వ్యక్తి ఆత్మహత్య

రేగొండ,డిసెంబర్13,మేజర్ న్యూస్(సూర్య):అనారోగ్య సమస్యలు భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన మామిడిశెట్టి సద్గురు(65) గత కొంతకాలంగా గుండె సంబంధిత,ఆస్తమా వ్యాధుల సమస్యలతో బాధపడుతున్నాడు. అనారోగ్య సమస్యలు భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లోని తల వెంట్రుకలకు వేసుకునే రంగు తాగి చికిత్స పొందుతూ శు క్రవారం మృతి చెందాడు. మామిడిశెట్టి సద్గురు కుమారుడు రాజేందర్ ఫిర్యాధు మేరకు ఎస్ఐ సందీప్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చింత శ్రీకాంత్ మరణం అత్యంత బాధాకరం

### ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన

### - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ (25) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై దేవరుప్పుల నుండి ధర్మాపురం వెళ్తుండగా మార్గం మధ్యలో అన్నగా కొత్తవాడ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి తాటి చెట్టుకు ఢీకొట్టుకుని మరణించాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీకాంత్ భౌతికదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లాగా పార్టీ నాయకులతో కలిసి ఏరియా ఆసుపత్రికి చేరుకుని శ్రీకాంత్ పార్థివదేహాన్ని పరిశీలించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి శ్రీకాంత్ మేడం అత్యంత బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి గులాం రసూల్ నాయకులు ఓడపల్లి రవీందర్ రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇనుగుర్తిలో

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే



ఇనుగుర్తి, డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం అమలు కోసం ఇనుగుర్తి గ్రామంలో మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి ఆధ్వర్యంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ప్రారభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడతలో ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల ప్రకారం సొంత స్థలం కలిగి ఉన్న లబ్ధిదారులు ఈ పథకానికి అర్హులని,రెండవ విడతలో విధివిధానాలు మారవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహాశీల్దార్ ఆకుల రవి,ఇనుగుర్తి పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కౌణతం ప్రభాకర్,సలీమ్,అజయ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,కుంచాల రమేష్,కౌణతం రాములు,కొలిపాక నారాయణ,వల్లముల మురళి,బండి వెంకన్న,ప్రశాంత్, అల్లపు రాములు,పరుపాటి రామన్న,చిన్నాల వెంకన్న,చెట్టబోయిన యాకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 19 ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి.



కురవి డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లాలోని అతిపెద్ద దేవాలయం కురవి మండలంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం ఆలయ మండపంలో అట్టహాసంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్.సమత నేతృత్వంలో నిర్వహించారు.ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, కుదురుపాక ఉప్పలయ్య, బందెల సంజీవరెడ్డి, దొంగలి జనార్దన్ రెడ్డి, ధరావత్ రజిత, గడీల భిక్ష పతి, ప్రొద్దుటూరి సత్యనారాయణ, భూక్య శక్రు, గుగులోత్ సోమ్లా, వెంపటి శ్రీను, టి.వెంకటేశం గౌడ్, కాసుల మల్లికార్జున్, రెడ్యాల శ్రీనివాస్ లు ప్రతిజ్ఞ అనంతరం సభ్యుల ఏకగ్రీవ తీర్మానంతో ఆలయ కమిటీ ఛైర్మన్ గా కొర్ని రవీందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు.అనంతరం దేవస్థానం సన్నిధిలో గల ఛైర్మన్ కార్యాలయంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ వేదాఆశీర్వాదాలతో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో కురవి మండలం నేరడ గ్రామానికి చెందిన కొర్ని రవీందర్ రెడ్డి ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు.పాలక మండలి సభ్యులను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు,గ్రామ ప్రజలు, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్,గుండ్రాతిమడుగు సొసైటీ ఛైర్మన్ గార్లపాటి వెంకట్ రెడ్డి,చందు నాగన్న,నజీర్, ఇరుగు వెంకన్న,ఉపేందర్, కొర్ని కృష్ణారెడ్డి,నూకల మల్లయ్య దిలీప్,జనార్ధన్,మాజీ జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి,,యూత్ మండల అధ్యక్షులు దడిగల శరత్, ఉపాధ్యక్షులు కొర్ని అనిల్ తదితరులు ఘనంగా సత్కరించారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో

# రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి




### సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్.

### అమ్మపురంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమం.

తొర్రూరు డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి 6 గ్యారంటీలలోని హామీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొర్రూరు మండలం అమ్మపురం గ్రామంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు డొనుక దర్గయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వేలో ప్రజలను పది సంవత్సరాల గత ప్రభుత్వ పాలకులు ఈ నూతన ప్రభుత్వ పాలకులకు తేడాలు ఏమైనా ఉన్నాయని ప్రజలను అడుగగా గ్రామంలో సైడు కాలువలు, వృద్ధాప్య, వితంతు పెన్షన్, నూతన రేషన్ కార్డులు గృహలక్ష్మి పథకంలోని ప్రతి మహిళకు 2500 రూపాయల ఇస్తామని చెప్పి ఒక్క ఫ్రీ బస్సు మాత్రం వర్తింప చేశారని అది మేము కూలి చేసుకుంటే గాని బ్రతకలేని స్థితిలో మేముంటే ఊర్లు తిరిగే సమయం మాకు ఎక్కడ ఉందని... ఫ్రీ బస్సు పథకం కూడా డబ్బులు ఉన్నవారికి ఉద్యోగస్తులకే ఎక్కువగా ఉపయోగపడుతుందని అన్నారు. ఎక్కువగా ఏ ప్రభుత్వం వచ్చినా అన్ని ఉన్న వారికే పథకాలు అందజే స్తున్నారని అసలు భూమిలేని వారితో పాటు కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ప్రభుత్వాలు ఏమీ ఇవ్వడం లేదని... అంతేకాకుండా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేటికీ ఆ హామీ ఊసేత్తకుండా కాలయాపన చేయడం సరి కాదని వెంటనే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని అన్నారు. గ్రామంలో గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఇల్లు లేని ఏ ఒక్కరికి ఇల్లు మంజూరు చేయలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వమైన ఇండ్లు మంజూరు చేస్తుందని ఆశతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించామని ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రెండు పడక గదుల ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల రూపాయలు లబ్ధిదారునికి ప్రభుత్వమే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ఇంటింటికి సీపీఎం కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, ధరావత్ ప్రవీణ్, డొనుక యాకాంత వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి



## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తిరుపతి

పరకాల రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్: పేదలు, కార్మికులు, ఉద్యోగులు, కష్ట జీవుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఎం హనుమకొండ జిల్లా రెండవ, మహాసభలు డిసెంబర్ 14, 15వ, తేదీలలో హసన్ పర్తి లో జరుగుతున్నాయని, వాటిని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి. తిరుపతి పిలుపునిచ్చారు. శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని అమర దామంలో సిపిఎం మహాసభల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు. జిల్లాలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలు, కార్మికులు, కర్షకులు పేదలు మహిళలు తదితర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు కార్యచరణ రూపొందించడం కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రంలో బిజెపి గత పది సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని దివాళ తీశాయి. విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షగా మారింది ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి. ప్రజలు చెమటోర్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబడుతుంది. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు, రాష్ట్రాల హక్కులపై రాజ్యాంగం పై దాడి చేస్తుంది. దేశ సంపదను కొల్లగొడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచి భారం మోపుతుందని, అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకై ఉద్యమాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు కోసం జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్, ఓర్సు చిరంజీవి, మాటూరు సతీష్, బి.నిఖిల్ లు పాల్గొన్నారు.

# కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్ క్లాస్ రూమ్‌టు కార్పొరేట్ అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్



హనుమకొండ డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య) కిట్స్ వరంగల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యం బి ఎ విభాగము వారు కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) కిట్స్ ఎంబీఏ స్టూడెంట్స్ క్లాస్ రూమ్ టు కార్పొరేట్(కార్పొరేట్‌కు తరగతి గది) అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను విద్యార్థుల, అధ్యాపకుల సాంకేతిక మేనేజ్‌మెంట్ నైపుణ్యాభివృద్ధి సామర్థ్య ల కోసం కిట్స్ వరంగల్ క్యాంపస్ లో నిర్వహించిందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. ఇట్టి ప్రోగ్రాం కు ముఖ్య అతిథి గా గ్లోబల్ ట్రైనర్, విజిటింగ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ రమేష్ వేముగంటి ప్రసంగించారు. ఇది 13 డిసెంబర్ 2024న కిట్స్ వరంగల్ క్యాంపస్ లోని సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ వరంగల్ అడిషనల్ సెక్రెటరీవి సతీష్ కుమార్ కళాశాల కోసం విద్యార్థుల, అధ్యాపకుల సాంకేతిక యాజమాన్య మెళకువలు విజయవంత%శీ%గా నిర్వహించడం పట్ల యం బి ఎ అధ్యాపక సమన్వయకర్తల బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి, కార్పొరేట్ ట్రైనర్ , విజిటింగ్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ రమేష్ వేముగంటి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం ఉన్నవారు నిరంతర పోరాట పటిమ, సాధన, డిజిటల్ ఆలోచన లతో కూడిన మేనేజ్‌మెంట్ పరిజ్ఞానం, వ్యాపార చతురత తో విద్యార్థులను రేపటి గ్లోబల్ ప్రొఫెషనల్ మేనేజర్‌లు గా తీర్చిదిద్దడం ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యమన్నారు. కార్పోరేట్ రంగా లలో ఉత్తమ ఉద్యోగా లలో పోటీ పడటానికి, సరైన వైఖరిని పెంపొందించడానికి మొత్తం అవగాహన కల్పించారు. అనుభవం జ్ఞానాన్ని తెస్తుంది. మీ భవిష్యత్తు మీ కృషి పట్టుదల, నైపుణ్యభివృద్ధి పై ఆధార పడి ఉంద ని సగర్వంగా తెలుపుతూ ఆయన ప్రసంగాన్ని ముగించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె వేణుమాధవ్ అధ్యక్షోపన్యాసం చేశారు. ఈ వర్క్‌షాప్ ఇన్‌స్టిట్యూట్ ప్రయోజనం కోసం విజ్ఞాన యోగ్యమైన సమాచారం, దూర దృష్టి తో కూడిన ప్రదర్శన అని తెలిపారు. సంతృప్తికి పరిమితి లేదు. అధ్యాపకులు అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతిక రంగాల పై విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇది ఒక రకమైన యాజమాన్య సాంకేతిక వేదికగా నిలచిందని సగర్వంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో కిట్స్ వరంగల్ ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ పి సురేందర్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి ఆర్ ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి,వివిధ విభాగాల విభాగాధిపతులు,డీన్ లు, కిట్స్ వరంగల్ యొక్క 60 మంది యం బి ఎ విద్యార్థులు, అధ్యాపకులు, డాక్టర్ జి రత్నాకర్, డాక్టర్ సునీత చక్రవర్తి, డాక్టర్ ఎస్ సారిక, కె శశాంక్, డాక్టర్ కె జైపాల్, టి త్రివేణి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం శ్రీకాంత్

## శ్రీకాంత్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు

## - బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్



దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన యువ నాయకుడు చింత శ్రీకాంత్ (25) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై దేవరుప్పుల నుండి ధర్మాపురం వెళ్తుండగా మార్గం మధ్యలో అన్నగా కొత్తవాడ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి తాటి చెట్టుకు ఢీకొట్టుకుని మరణించాడు. విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు జోగు సోమనర్సయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి నాయకులు చింత యాదగిరి బాషిపాక అబ్బయ్య బాషిపాక యాదగిరి చింత పరశురాములు గుండె రమేష్ ఉప్పుల పరుశురాములు ఉప్పుల సంజీవ్ జలగం నరేష్ ఉప్పుల సామ్రాట్ జోగు ప్రదీప్ జోగు కిరణ్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భవణ నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఎఐటీయు హనుమకొండ

## జిల్లా సమితి డిసియల్‌కు వినతి



హనుమకొండ డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య)హనుమకొండ కలెక్టరేట్ లో గల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం లో శుక్రవారం ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యం లో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు డిమాండ్ల తో కూడిన వినతి పత్రం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ చాణిక్య , రాజ్యలక్ష్మి, కి అందజేసినారు. అనంతరం ఏ ఐ టి యూ సి, జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి,జక్కు రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కు ప్రభుత్వం అభివృద్ధి కాంట్రాక్ట్ పనులన్నీ స్థానికులకే కేటాయించాలని, సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ ఆలోచన మానుకోవాలని,ప్రతి కార్మికుని కి లేబర్ కార్డులు ఫ్రీగా ప్రభుత్వమే ఇవ్వాలని, లేబర్ అడ్డాల లో ప్రభుత్వం వారికి షెడ్లు నిర్మాణం చేపట్టాలని, ప్రమాదంలో మరణించిన కార్మికులకు 10 లక్షల ఎక్స్ గ్రేసియా, గాయపడిన వారికి ఐదు లక్షల చొప్పున ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి పదివేల రూపాయల పెన్షన్ అమలు చేయాలని, నిరుపేదలైన ఇండ్లు లేని పేద కార్మికులకు డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్, బొర్ర స్వరూప, మేకల కవిత తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్లు మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు-2024



కాజీపేట డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని ఫాతిమా నగర్ లో గల చర్చ్ పాస్టర్ బిషప్ డాక్టర్ ఉడుముల బాల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు 2024 త్రీనగర అనగా.. కాజీపేట, హనుమకొండ, వరంగల్లు పరిసర పట్టణాలను కలుపుకొని ఈ పండుగను కుల, మత, జాతి, భేదాలు లేకుండా ప్రజలకు అందరికీ హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నాము. గత 11 వసంతాలుగా వరంగల్లు మహా నగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలు దిగ్విజయంగా జరుపుకున్నాము. ఈ సంవత్సరం 12వ వరంగల్లు మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకొనుటకు సిద్ధమయ్యాము. ఈ వేడుకల ముఖ్య ఉద్దేశం ఏమనగా సంఘాలకు అతీతంగా అందరూ క్రైస్తవులు ఒకచోట చేరి ఈ లోకానికి రక్షణార్ధమై జన్మించిన బాల యేసును ఆరాధించుట, దేవుని స్తుతించుట, కృతజ్ఞతలు చెల్లించుట, కీర్తించుట. ఒకే హృదయంతో, ఒకే రీతిగా దేవుని స్తుతించి ఆరాధించుట కొరకు విశేష విధంగా మన త్రీనగర పట్టణాలు యావత్తు తెలంగాణ రాష్ట్రంపై దేవుని వరాలు కురియాలని మనుషులందరూ ఒక వసుదైక కుటుంబం గా జీవించాలని ప్రార్థిస్తూ క్రీస్తు జయంతిని జరుపుకుంటూ ఈ పండుగ ఆనందాన్ని అందరూ పొందాలని కోరుకుంటున్నాను. ఈ పండుగలను 2024 సంవత్సరం డిసెంబర్ 15వ తారీకు ఆదివారం రోజున సాయంత్రం 6:30 గం. లకు పునీత అంతోని కళాపుణ్యక్షేత్రం, క్యాథలిక్ టి సి ఎఫ్ అన్ని సంఘాల నేతృత్వంలో యునైటెడ్ మెగా క్రిస్మస్ వేడుకలను ఫాతిమానగర్ లో నిర్వహించబడును. త్రీనగర క్రైస్తవ సంఘాల పెద్దలు బిషప్ లు, పాస్టర్ లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొని ప్రార్థిస్తారు.

ఈ పండుగను పురస్కరించుకొని పాటల పోటీలు, కొరియోగ్రఫీ ( నృత్య ప్రదర్శనలు), బైబిల్ క్విజ్, క్లుప్త ప్రసంగాల పోటీలు నిర్వహించడం జరిగినది. 15వ తారీకు జరిగే ఐక్య క్రిస్మస్ వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేస్తారు. డిసెంబర్ 15వ తారీఖున జరిగే వరంగల్ మహానగర మెగా ఐక్య క్రిస్మస్ వేడుకలలో పునీత సిసిలియా సంగీత అకాడమీకి చెందిన డివైన్ మెలోడీస్ ని 100 మందికి పైగా గాన కళాకారులతో క్రీస్తు జయంతి మధుర సంగీత గానాలాపన రెవరెండ్ ఫాదర్ సురేందర్ ఆధ్వర్యంలోని నిర్వహించడం జరుగుతుంది. క్రీస్తు జయంతి ప్రతిబింబించే నృత్యాలు మరియు అన్ని సంఘాల ప్రతినిధులచే క్రీస్తు జయంతి శుభాలు సందేశాలు ఉంటాయి. (త్రీనగర) కాజిపేట్, హనుమకొండ, వరంగల్ క్రైస్తవ సంఘాల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి వచ్చి దేవుడిని ఆరాధించి ఆశీర్వాదాలు పొందాలని ఆహ్వానిస్తున్నాం అని బిషప్ ఉడుముల బాల ఆర్ సి ఎం అన్నారు. ఈ సమావేశంలో బిషప్ డానియల్ కళ్యాణపు ఇ ఎఫ్ జి, బిషప్ మార్కండేయ, టి జోసెఫ్, మర్రెడ్డి, సురేష్, సురేందర్, జి అను కిరణ్, బి జోస్నా, సిబి రవి కిరణ్, బొజ్జ క్రిస్టఫర్ పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గంలో ఇద్దరికీ చోటు

## రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## జిల్లా కార్యదర్శిగా మెరుగు ప్రసన్న

## జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజా రామ్





పరకాల రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీలో పరకాల నడికుడ చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు చోటు దక్కింది. జిల్లా కార్యదర్శిగా మెరుగు ప్రసన్న జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజారామ్ ను హనుమకొండ జిల్లా మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగ మల్లేశ్వర రావు , వ్యవహరించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీని ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఉపాధ్యాయుల డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అవి పరిష్కరించే అంతవరకు పోరాటం చేస్తామని వారు అన్నారు మా నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి నాగుర్ల ఆర్థిక సహాయం





పరకాల రూరల్ డిసెంబర్ 13 మేజర్ న్యూస్:నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన .కొడెపాక రాజయ్య గ్రామ పంపు ఆపరేటర్ శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా వారి పార్థివదేహాన్నితెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు సందర్శించి వారి పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. మృతుడు రాజయ్య కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం గ్రామంలోని కిన్నెర నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులను మృతి గల కారణాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. బిఆర్ఎస్ జిల్లా నాయకులు నాగుర్ల సంతోష్. .సమ్మయ్య.రాజయ్య. భాస్కర్ జన్ను స్వామి సూరయ్య మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# చింత శ్రీకాంత్ అంతిమయాత్రలో పాల్గొన్న పెద్ది

## శ్రీకాంత్ మరణం నన్ను కలచివేసింది

## పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చింత శ్రీకాంత్ (25) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై దేవరుప్పుల నుండి ధర్మాపురం వెళుతుండగా మార్గం మధ్యలో అనగా కొత్తవాడ శివారులో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి తాడిచెట్టుకు ఢీకొట్టుకుని మరణించాడు. విషయం తెలుసుకున్న పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ శుక్రవారం వెంటనే శ్రీకాంత్ భౌతికదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్ళగా ఏరియా ఆసుపత్రికి చేరుకుని శ్రీకాంత్ పార్థివదేహాన్ని పరిశీలించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అనంతరం మండల కేంద్రంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. శ్రీకాంత్ నాతో ఎంతో సన్నిహితంగా



ఉండేవాడని శ్రీకాంత్ మరణం నన్ను కలిచివేసిందని శ్రీకాంత్ నాకు కుడి భుజం లాంటివాడని అన్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసి ఎండి జాకీర్ హుస్సేన్ మాసంపల్లి మహేందర్ తోటకూరి రమేష్ ఉప్పుల ప్రకాష్ యువ నాయకులు తదితరులు ఉన్నారు.

# విద్యార్థులసంఖ్య పురోగతిపైతనదైన కృషి చేస్తున్న డి టి ఎఫ్ మండల అధ్యక్షుడు మండల రాజు

## సొంత వాహనంలో విద్యార్థులఇంటి వద్ద నుంచి

## పాఠశాలకు తీసుకొస్తున్న ఉపాధ్యాయుడు రాజు

నెల్లికుదురు డిసెంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగాప్రతి ఒక్కరు కృషి చేయాలనిఎంపియుపిఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు రాజు అన్నారు.శుక్రవారం మండలంలోని నైనాల గ్రామంలోఎంపియుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న మండల రాజు విద్యార్థుల సంఖ్యను పెంచే దిశగా తనదైన శైలిలో తనసొంత వాహనంపై విద్యార్థులనువారి ఇంటి వద్ద నుండిపాఠశాలకు తీసుకొచ్చివిద్యార్థులభవిష్యత్తుకుదారిచూపడంలో కృషి చేస్తున్నారు.అనంతరం డిటిఎఫ్ మండల అధ్యక్షుడు,ఎంపీ యు పి ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు రాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు వచ్చే విధంగా తల్లిదండ్రులు చొరవచూపాలని కోరారు.



### హనుమత్ వ్రతం సందర్భంగా విశేష పూజలు

### అందుకున్న అభయ ఆంజనేయ స్వామి



కాజీపేట డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని జూబ్లీమార్కెట్ లో గల దక్షిణ ముఖంగా వెలసిన శ్రీ అభయ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమత్ వ్రతం సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకము, సింధూర విలేపనము, అలంకరణ జరిగిన అనంతరం భక్తుల నడుమ విశేష పూజలు నిర్వహించిన దేవాలయ ప్రధాన అర్చకులు జాగల్లపుడి శ్రీనివాస శర్మ. ప్రజలందరికీ సకల కార్యసిద్ధికి హనుమత్ వ్రతం వలన సకల కార్యాలు నెరవేరుతాయని శ్రీనివాస శర్మ అన్నారు. విశేష పూజ అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందించిన దేవాలయ కమిటీ సభ్యులు.

### తెలంగాణ ప్రభుత్వం వాహన దారులకు

### భారీ రాయితీ కల్పించింది

### సద్వినియోగం చేసు కోవాలి

### ఎస్ ఐ మురళీధర్ రాజ్




కేసముద్రం,డిసెంబర్,13 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాహనదారులకు భారీ రాయితీ కల్పించిందని, సద్వినియోగం చేసుకో వాలని కేసముద్రం ఎస్ ఐ మురళీధర్ రాజ్ అన్నారు. శుక్రవారం ఎస్ఐ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ...వాహనదారులు ఎదుర్కుంటున్న ఫైన్ విషయాలలో ప్రభుత్వం తీపి కబురు అందిం చిందని,బైకుల పై 80 శాతం అంటే 700 రూపాయలు ఉంటే 140 రూపాయలు కడితే చాలునని,కార్లపై 60 శాతం అంటే రూ.2000 ఉంటె 800 కడితే చాలునని తెలిపారు.డిసెంబరు 26 నుండి జనవరి 10వ తేదీ వరకు ఈ అవకాశం కల్పించబడిందని, వాహనదారులు మీసేవ ఈ చాలన్ ద్వార చెల్లించ వచ్చని ఎస్ఐ మురళీధర్ రాజ్ వాహనదారులకు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు దళారుల

## పాలు కాకూడదు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముందరమేష్

ధర్మసాగర్ డిసెంబర్ 13 (మేజర్ న్యూస్)రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలబడి ప్రభుత్వ పథకాలు దళారీలపాలు కాకుండా నేరుగా అందించాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షులు మంద రమేష్ కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం రెండవ రోజు రిలే నిరాహార దీక్షలను విరమింప చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యా వైద్యం ఉపాధి భూమి ఇండ్లు అనే అంశంపై రాష్ట్ర అధ్యక్షులు విశారాధన్ మహారాజు పిలుపుమేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. పేదలైన వారికి విద్య అందని ద్రాక్షగా ఉందని వారు అన్నారు వైద్యం డబ్బులు ఉంటేనే సాధ్యపడే ఈ రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మేరకు వైద్య ఖర్చులకు అందించడం సంతోషదాయకంగా ఉందని వారు అన్నారు. వ్యవసాయ భూములేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూములను ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ప్రతి ఒక్కరికి ఇండ్లు




మంజూరి అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రావుల వేణు మహేందర్ రెడ్డి, మురళీకృష్ణ, పూల రమేష్ గౌడ్, గంధమాల సాంబరాజు, మాజీ ఉప సర్పంచ్ రంజిత్, జిల్లా కోశాధికారి కొట్టే యోసేపు, మాదాసి కుమారస్వామి, కొట్టే ప్రవీణ్ కుమార్, బిక్షపతి, ఎడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం

## కురవి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఔదార్యం

### తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను అక్కున చేర్చుకున్న

### కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్

### 20000 రూపాయిల ఆర్థిక సహాయం అందజేత

కురవి డిసెంబర్ 13, మేజర్ న్యూస్ (సూర్య): నేరస్థుల పట్ల కఠినంగా వ్యవహరించే పోలీసుల హృదయాలలో మానవత్వం పరిమళించింది.దండించడమే కాదు,కరుణచూపే దయాహృదయాలుగా మారి దిక్కుతోచని స్థితిలో ఉన్న చిన్నారులకు తమ ఆపన్నహస్తం అందించారు. వివరాల్లోకి వెళితే బలపాల గ్రామానికి చెందిన చిన్నారులు గోల్కొండ సుమలత, నాగమణి లుతల్లి తండ్రులను కోల్పోయి గత కొంత కాలంగా వారి అమ్మమ్మ దగ్గర ఉంటున్నారు.ఈ విషయం పలు మీడియా సంస్థలు కథనాలు గా ప్రచురించాయి.చిన్నారుల ధీన గాథను తెలుసుకున్న కురవి ఎస్ ఐ గండ్రాతి సతీష్ శుక్రవారం తన సిబ్బందితో కలిసి బాధిత కుటుంబం ఇంటికి వెళ్ళి వారి స్థితి గతులను తెలుసుకున్నారు.పరిస్థితిని చూసి చలించిన ఎస్ ఐ సతీష్ పదివేల రూపాయిలు,కురవి పోలీస్ సిబ్బంది అంతా కలిసి మరో పది



వేల రూపాయిలు మొత్తం కలిపి ఇరవై వేల రూపాయిలు ను చిన్నారుల బ్యాంకు ఖాతాలో లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేశారు. చిన్నారులకుఇంటికి వెళ్లి ఫిక్స్ డిపాజిట్ తాలుకు బాండ్ పేపర్స్ మరియు ఫ్రూట్స్ అందించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రంలో ఏ ఎస్ ఐ సదయ్య, ఏఎస్ ఐ వెంకన్న, హెచ్ సి వెంకటయ్య,పి.సిలు బద్రు, రమేష్, కాశీరం, యాకేష్,డబ్బు పి.సి శ్రావణి స్థానిక గ్రామ పెద్దలు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు పాతచలానాలు పూర్తిగా చెల్లించాలి

### ఎస్సై రమేష్ బాబు

### ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్ఐ

నెల్లికుదురు డిసెంబర్ 13 మేజర్ న్యూస్(సూర్య) సరైన కాగితాలు లేకుండా వాహనాలు నడిపేవాహనదారుడు పాత చలానాలు పూర్తిగా చెల్లించాలనిఎస్సై రమేష్ బాబు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోనిషేధిత మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా ఎస్సైరమేష్ బాబు ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూగత నెల రోజులుగా వాహనదారులకుపెండింగ్లో ఉన్నవన్నీపూర్తిగా చెల్లించాలని,చలానాలు చెల్లించని వాహనదారులు తనిఖీలలోపుర్తిస్థాయిలో చెల్లించని యెడల వాహనాలను జప్తుచేయవలసివస్తుందని అన్నారు. ప్రస్తుత కాలంలోయువత మాదకద్రవ్యాల వైపు ఆసక్తిచూపుతున్నారని,వాటిని నివారించే క్రమంలో



వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలోఏఎస్ఐ గుంటుక యాకయ్య,కానిస్టేబుల్ రవీందర్,మస్కపురి యాకన్న,శ్రీనుపోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణలో పాల్గొని చిన్నారికి ఆశీర్వాదము

### - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగంపెల్లి భిక్షమ్మ - మైసరావు మనుమరాలి నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ మహోత్సవం వేడుక శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా ఆ శుభకార్యానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ శుభకార్యంలో వారి వెంట మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ ముత్యాల అరవింద్ గ్రామపార్టీ అధ్యక్షుడు దాసగాని మల్లేష్ కైరక శివాజీ బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.



# శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చూస్తూ ఊరుకోం






ధర్మసాగర్ డిసెంబర్ 13 (మేజర్ న్యూస్) శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చూస్తూ ఊరుకోమని ధర్మసాగర్ సీఐ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు ఆయన శుక్రవారం కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రౌడీషీటర్లను ఉద్దేశించి సిఐ మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే పనులు జీవితకాలం బాధపడేలా చేస్తాయని ఏదైనా పని చేసే ముందు కుటుంబం కోసం ఆలోచించాలని అన్నారు. తల్లిదండ్రులు, భార్య పిల్లలు కుటుంబం అంతా మన వల్ల బజార్లో పడకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. క్షణికావేశంతో చేసే పనులు జీవితకాలం వెంటాడుతాయని ఆయన హితవు చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో త్వరలో ఎన్నికలు రానున్నాయని మీ ప్రవర్తన మార్చుకొని ఉండాలని కోరారు. ఒకసారి చేసే పనికి గత కొంతకాలం నుండి రౌడీషీటర్లుగా పోలీసు స్టేషన్ లోని నోటీసు బోర్డులో ఫోటోలతో సహా అతికించబడి ఉన్నారని అవి తొలగించుకోవడానికి ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి భూ వివాదాలు గాని, మత్తు పదార్థాల జోలికి గాని, ఇతరులను మోసం చేసినట్టుగానీ తెలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పు అని ఆయన అన్నారు.

**పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటన సిఐ ప్రవీణ్ కుమార్**

ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం పొల్యూషన్ సిబ్బందితో కలిసి శ్రీ ప్రవీణ్ కుమార్ మొక్కలు నాటారు. పచ్చదనాన్ని మనం కాపాడితే అది మనల్ని మన తర్వాత తరాలని కాపాడుతుందని మొక్కల పెంపకం ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకుంటే కాలుష్య నివారణకు తోడుగా ఉంటుందని ఆయన పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్ద ఎత్తున ముక్కలు నాటి కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జానీ పాషా, నరసింహులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

**పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ**

**పురోహితులు బుక్క వీరన్న**




కురవి డిసెంబర్ 13 మేజర్ న్యూస్ (సూర్య):కురవి ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు మండల కేంద్రానికి చెందినప్రముఖ పురోహితులు బుక్క వీరన్న స్టడీ మెటీరియల్ ల ను శుక్రవారం అందజేశారు . ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో బుక్క వీరన్న మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు.అనంతరం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ .రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ప్రతిరోజు పాఠశాలకు హాజరయ్యేటట్లు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. లిటిల్ టీచర్ కాన్సెప్ట్ ను విద్యార్థులలో డెవలప్ చేయాలని సూచించారు, దీనివలన విద్యార్థులలో మంచి సామర్థ్యాలు అలవడతాయని , పరీక్షలు రాసేటప్పుడు చక్కని ప్రజెంటేషన్ చేయగలరని సూచించారు. దాత అందించిన స్టడీ మెటీరియల్ తో బాగా చదువుకొని అత్యంత ప్రతిభ కనబర్చాలని సూచించారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతి సబ్జెక్టులలో స్లిప్ టెస్టులు, చాప్టర్ వైజ్ గా టెస్టులు, ప్రీ ఫైనల్ టెస్టులు నిర్వహించాలన్నారు. గత సంవత్సరము పాఠశాలలో 95% ఉత్తీర్ణత ఉన్నదని ఈ విధ్యా సంవత్సరం 100% ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ సంవత్సరం ఎక్కువ మంది విద్యార్థులను బాసరలో త్రిబుల్ ఐటీ మరియు టి ఎస్ ఆర్ జె సి లలో ఎంపికయ్యేల తీర్చిదిద్దాలని ఆయన అన్నారు..కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎండి వహీద్ , నాగులపాటి నాగయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయులు సైదులు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు , స్టాఫ్ సెక్రటరీ దైద వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ బాలుర వసతి గృహంలో వైద్య శిబిరం







దేవరుప్పుల డిసెంబర్ 13 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిభిరంలో పాల్గొన్న డాక్టర్ వెంకటలక్ష్మీ 42 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఈ సీజన్లో వచ్చే వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా గాలి ద్వారా వచ్చే కరోనా, జలుబు, దగ్గు, క్షయ వ్యాధి కంఠసర్పి తట్టు అలాగే కలుషితమైన ఆహారం, కలుషితమైన నీటి ద్వారా వచ్చే వ్యాధులైన వాంతులు, విరోచనాలు, టైఫాయిడ్ జ్వరం, కామెర్లు, బంక విరోచనాలు, కడుపులో నులిపురుగులు, దోమ కాటు ద్వారా వచ్చే మలేరియా, చికెన్ గున్యా, డెంగ్యూ, మెదడువాపు ,బోధకాలు తదితర వ్యాధులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం వల్ల ఎన్నో వ్యాధులు రాకుండా చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ వసంత హాస్టల్ వార్డెన్ చింత యాకయ్య ఆశ వర్కర్ పుష్ప తదితరులు పాల్గొన్నారు.